Regd: No. H 634 Andhra Janatha Hyderabad 4 పేజీలు: 7 నయా పైసలు

పాకిస్తాన్ ప్రభుత్వానికి ఇండియా ఆక్షేపణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 5

యూఎస్ పాకిస్తాన్ సరిహద్దుల్లో పాకిస్తాన్ సాయుధ సైనికులు అకారణంగా కాల్పులను జరిపి సరిహద్దు సమీపంగా పొలాలలో రైతులు ప్రశాంతంగా పంటకోసుకోనకుండా నిరోధించినందుకు భారత ప్రభుత్వం నేడు పాకిస్తాన్ ప్రభుత్వానికి ఆక్షేపణ తెలియజేసినది. గత కొద్ది వారాలుగా మణిపూర్-భోలాపేట ప్రాంతంలో రైతులపై పాక్ పోలీసులు తుపాకులు ప్రేలుస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.

ఆంధ్రజనత

200770

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం



సంపుటి 4 హైదరాబాద్, శనివారం 6-12-1958 సంచిక 154

పాకిస్తాన్‌తో యుద్ధం సంభవించే అవకాశం లేదు

ఒకవేళ పరిస్థితి విషమిస్తే దాన్ని ఎదుర్కోవటానికి సన్నద్ధులమై ఉండాలని లోక్‌సభలో నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 5

పాకిస్తాన్‌తో ఇప్పుడు గాని, రేపుగాని, ఆ తర్వాతగాని యుద్ధం వస్తుందని "నేను అనుకోవటం లేదని" ప్రధాని నెహ్రూ డు లోక్ సభలో అన్నారు.

అయితే దాన్ని పూర్తిగా త్రోసివేయటానికి వీలులేదు. అవాంతరానికి సిద్ధపడి ఉండాలని ఆయన అన్నారు.

"యుద్ధం వస్తుందని అనుకోను. ఎందువల్లనంటే పాక్ ప్రజలుగాని, పరిపాలకులుగాని అటువంటి పనికి దిగేటంత అవివేకులు కారు. ఇక మనం అయితే అటువంటి పనికి ఎన్నటికీ సిద్ధపడం. కాని ఒకవేళ భయంకరమైన పరిస్థితి ఏదైనా ఏర్పడి యుద్ధం సంభవించినట్టయితే పార్లమెంట్ సభ్యులుగాని, లేక ఇతరులు మరెవరైనాగాని ఆందోళన పడతారని నేను అనుకోను" అన్నారు శ్రీ నెహ్రూ.

ఇండియా రక్షణ విధానం కేవలం మనల్ని మనం రక్షించుకోవటం మీదనే గాని, ఒకరికి హానిచేయటం మీద ఆధారపడలేదని శ్రీ నెహ్రూ అన్నారు. రాజకీయంగా చెప్పాలంటే ఇతర దేశాలతో స్నేహసంబంధాలు నెరపుకోవటం అనే విధానంతో అది ఏతచేయబడిందని ఆయన అన్నారు. అన్నిటి కంటె అదే పెద్ద రక్షణ. పైగా మరొక ముఖ్య విషయం ఏమిటంటే ఇటు రక్షణకీ, ఇతర ప్రయోజనాలకీ గాను భారత ప్రభుత్వం ఒక పారిశ్రామిక కేంద్రాన్ని నిర్మించుకోవటానికి యత్నిస్తున్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

"ఏదేశమైనాసరే ఆయుధాలను తానే ఉత్పత్తి చేసుకోవాలి. అసలైన రక్షణ అందులోనే ఉన్నది. ఇతర దేశాలనుంచి మేలిరకం ఆయుధాలను దిగుమతి చేసుకొనటానికి బదులు రెండవరకం అయినప్పటికీ వాటిని స్వంతంగా ఉత్పత్తి చేసుకొనటం మంచిది. ఆయుధాల విషయంలో మన విధానం అదే. ఇతర దేశాలలో తయారౌతున్న గొప్పగొప్ప ఆయుధాలను మనం కోనుక్కోలేం. ఇతర దేశాల నుంచి ఎప్పుడైనా కొనుక్కొంటే వారు వదిలివేసిన ఆయుధాలను మాత్రమే. కొత్తవాటికోసం వెడతారు కనుక పాతవాటిని అమ్మివేస్తారు" అని అన్నారు శ్రీ నెహ్రూ.

"అణుయుద్ధం వస్తే ఏ దేశంగాని అణ్వస్త్రాలను ప్రతిఘటించి పోరాడలేదు. మనం అసలు పోరాడలేం. మన దగ్గర అణ్వాయుధాలను మచ్చుకు ఒక్కటైనా ఉంచుకునే ఉద్దేశం మనకి లేదు. అయితే అణుయుద్ధంలో సైతం దానినుంచి రక్షించుకోవటానికి మార్గం లేకపోలేదు. కనుక మన ఆలోచన "డిఫెన్స్" మీదనే తప్ప "అఫెన్స్" మీద ఉండదు. డిఫెన్స్‌కీ, అఫెన్స్‌కీ మధ్య గీత గీయటం నిజానికి కష్టమే. అయినప్పటికీ ఒక వ్యత్యాసం ఉన్నది. వేలకొలది మైళ్ళదూరం వెళ్ళి అక్కడ బాంబులు వేసివచ్చే బాంబర్లు మనకి అక్కర్లేదు. అటువంటివి పొందగలిగే అవకాశంకూడా మనకి లేదు. మనం ఉంచుకునేదల్లా అవసరం వచ్చినప్పుడు మన సరిహద్దులకు చేరువలో పనిచేయగలిగిన ఆయుధాలు మాత్రమే. సేనలు, నౌకా, వైమానికదళాలను అవసరమైన ఆయుధాలతో సన్నద్ధం చేసిఉంచటానికి ఈసూత్రం వర్తిస్తుంది" అని శ్రీ నెహ్రూ అన్నారు.

పాకిస్తాన్‌కు ఇతర దేశాలవారు సైనిక సహాయం అందజేస్తుండటం మూలంగా మిలటరీ బడ్జెట్‌పై భారత దేశం ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టవలసి వస్తున్నది. బందరేడు ఇతర దేశాల నుంచి విమానాలను కూడా చాలా కోనుక్కోవలసి వచ్చినది. ఎందువల్లనంటే విదేశ సైనికసహాయం అన్నది నిత్యం మన ఆలోచనల్లో ఉంటున్నది. అది యుద్ధానికి దారి తీయవచ్చునేమో అన్న భయం కూడా మనలో ఉన్నది. ఇటువంటి భయాన్ని కొన్ని సందర్భాలలో లెక్కచేయకపోయినప్పటికీ పూర్తిగా దాన్ని పట్టించుకోకపోవటం మంచిది కాదనీ, అందువల్లనే పారిశ్రామిక అభివృద్ధికై వినియోగించుకోవటానికి సహాయపడే డబ్బును మరో మార్గానికి మరలించవలసి వస్తున్నదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

శాస్త్రవిజ్ఞానరంగంలోను, సాంకేతిక రంగంలోను సంభవించిన అభివృద్ధి దృష్ట్యా రక్షణ వ్యయానికి సంబంధించి ప్రస్తుతం మనం అనుసరిస్తున్న పద్ధతిని పరిశీలించి అవసరమైన మార్పులు సూచించటానికిగాను పార్లమెంటు సభ్యులు, సాంకేతిక నిపుణులతో కూడిన ఒక కమిటీ వేయాలని శ్రీ బరూఆ ప్రవేశ పెట్టిన ఒక అనధికార తీర్మానంపై ప్రసంగిస్తున్న సందర్భంలో శ్రీ నెహ్రూ పై అభిప్రాయాలను వెల్లడించారు.

రాష్ట్రంలో రైతుల ఆర్థిక స్థితిగతులు సర్వే జరిపించాలని ప్రభుత్వానికి రైతు కాంగ్రెస్ కార్యవర్గం విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 5

రాష్ట్రంలో వ్యవసాయదారుల ఆర్థిక స్థితిగతులను సర్వే చేయటానికి ఒక నిపుణుల సంఘాన్ని నియమించాలని నేడు ఇక్కడ సమావేశమైన ఆంధ్రప్రదేశ్ రైతు కాంగ్రెస్ కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది.

రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి అధ్యక్షత వహించిన ఈసమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శులు శ్రీ పి. వెంకటరావు, శ్రీ ఎన్. రామచంద్రారెడ్డిగార్లు కూడా హాజరైనారు.

వచ్చే మార్చి నెలలో ఇక్కడ రాష్ట్ర రైతు కాంగ్రెస్ సమావేశాలు జరపటానికి కూడా నిశ్చయించబడినది.

నగదు గ్రాంటుల రద్దు బిల్లు ఎగువసభ ఆమోదం

హైదరాబాద్, డిసెంబర్ 5

ఆంధ్రప్రదేశ్ నగదు గ్రాంటుల రద్దు బిల్లును ఎగువసభ నేడు ఆమోదించినది.

బిల్లును ప్రతిపాదించిన రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు గారు బిల్లులోని ప్రధాన అంశాలను వివరించారు.

శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి (కమ్యూనిస్టు), శ్రీ రఘోత్తమ రెడ్డి (కాంగ్రెస్) శ్రీ హెచ్. కె. మిర్వాని, శ్రీమతి కోవటానికి యత్నిస్తున్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

"ఏదేశమైనాసరే ఆయుధాలను తానే ఉత్పత్తి చేసుకోవాలి. అసలైన రక్షణ అందులోనే ఉన్నది. ఇతర దేశాలనుంచి మేలిరకం ఆయుధాలను దిగుమతి చేసుకొనటానికి బదులు రెండవరకం అయినప్పటికీ వాటిని స్వంతంగా ఉత్పత్తి చేసుకొనటం మంచిది. ఆయుధాల విషయంలో మన విధానం అదే. ఇతర దేశాలలో తయారౌతున్న గొప్పగొప్ప ఆయుధాలను మనం కోనుక్కోలేం. ఇతర దేశాల నుంచి ఎప్పుడైనా కొనుక్కొంటే వారు వదిలివేసిన ఆయుధాలను మాత్రమే. కొత్తవాటికోసం వెడతారు కనుక పాతవాటిని అమ్మివేస్తారు" అని అన్నారు శ్రీ నెహ్రూ.

"అణుయుద్ధం వస్తే ఏ దేశంగాని అణ్వస్త్రాలను ప్రతిఘటించి పోరాడలేదు. మనం అసలు పోరాడలేం. మన దగ్గర అణ్వాయుధాలను మచ్చుకు ఒక్కటైనా ఉంచుకునే ఉద్దేశం మనకి లేదు. అయితే అణుయుద్ధంలో సైతం దానినుంచి రక్షించుకోవటానికి మార్గం లేకపోలేదు. కనుక మన ఆలోచన "డిఫెన్స్" మీదనే తప్ప "అఫెన్స్" మీద ఉండదు. డిఫెన్స్‌కీ, అఫెన్స్‌కీ మధ్య గీత గీయటం నిజానికి కష్టమే. అయినప్పటికీ ఒక వ్యత్యాసం ఉన్నది. వేలకొలది మైళ్ళదూరం వెళ్ళి అక్కడ బాంబులు వేసివచ్చే బాంబర్లు మనకి అక్కర్లేదు. అటువంటివి పొందగలిగే అవకాశంకూడా మనకి లేదు. మనం ఉంచుకునేదల్లా అవసరం వచ్చినప్పుడు మన సరిహద్దులకు చేరువలో పనిచేయగలిగిన ఆయుధాలు మాత్రమే. సేనలు, నౌకా, వైమానికదళాలను అవసరమైన ఆయుధాలతో సన్నద్ధం చేసిఉంచటానికి ఈసూత్రం వర్తిస్తుంది" అని శ్రీ నెహ్రూ అన్నారు.

పాకిస్తాన్‌కు ఇతర దేశాలవారు సైనిక సహాయం అందజేస్తుండటం మూలంగా మిలటరీ బడ్జెట్‌పై భారత దేశం ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టవలసి వస్తున్నది. బందరేడు ఇతర దేశాల నుంచి విమానాలను కూడా చాలా కోనుక్కోవలసి వచ్చినది. ఎందువల్లనంటే విదేశ సైనికసహాయం అన్నది నిత్యం మన ఆలోచనల్లో ఉంటున్నది. అది యుద్ధానికి దారి తీయవచ్చునేమో అన్న భయం కూడా మనలో ఉన్నది. ఇటువంటి భయాన్ని కొన్ని సందర్భాలలో లెక్కచేయకపోయినప్పటికీ పూర్తిగా దాన్ని పట్టించుకోకపోవటం మంచిది కాదనీ, అందువల్లనే పారిశ్రామిక అభివృద్ధికై వినియోగించుకోవటానికి సహాయపడే డబ్బును మరో మార్గానికి మరలించవలసి వస్తున్నదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

శాస్త్రవిజ్ఞానరంగంలోను, సాంకేతిక రంగంలోను సంభవించిన అభివృద్ధి దృష్ట్యా రక్షణ వ్యయానికి సంబంధించి ప్రస్తుతం మనం అనుసరిస్తున్న పద్ధతిని పరిశీలించి అవసరమైన మార్పులు సూచించటానికిగాను పార్లమెంటు సభ్యులు, సాంకేతిక నిపుణులతో కూడిన ఒక కమిటీ వేయాలని శ్రీ బరూఆ ప్రవేశ పెట్టిన ఒక అనధికార తీర్మానంపై ప్రసంగిస్తున్న సందర్భంలో శ్రీ నెహ్రూ పై అభిప్రాయాలను వెల్లడించారు.

రాజకీయ బాధితుల పిల్లలకు విద్యా సౌకర్యాలు

కేంద్ర ప్రభుత్వం నిశ్చయించినట్టు లోక్‌సభలో విద్యా మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 5

రాజకీయబాధితులు పోయినచపలనిన చాలకి కేంద్ర ప్రభుత్వం విద్యా సౌకర్యాలు లభించ గలవని నేడు లోక్‌సభలో విద్యా మంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి వెల్లడించారు.

వచ్చే సంవత్సరం నుంచి, రాజకీయ బాధితులపై ఆధారపడి విద్యనభ్యసిస్తున్న వారికి కేంద్ర ప్రభుత్వం కొన్ని సౌకర్యాలను కలుగజేయ గలదనీ, ఇందుకుగాను 1959-60 పద్దు క్రింద ఆరు లక్షల-రూపాయలు కేటాయించ బడినదనీ ఆయన ఒక ప్రశ్నకు సమాధానంలో వెల్లడించారు. కేంద్ర పాలిత ప్రాంతాలలో ఖర్చునంతటినీ, రాష్ట్రాలలో సగం ఖర్చును, ఇందుకు సంబంధించి, కేంద్ర ప్రభుత్వం భరించగలదని ఆయన వివరించారు. రాజకీయ బాధితుల పిల్లలకు, కొడుకులు మరణించిన రాజకీయ బాధితుల మనుమలకు ఈ సౌకర్యం వర్తించగలదని ఆయన అన్నారు.

భూములు కేటాయించబడిన రాజకీయ బాధితులకు కూడా ఈ సౌకర్యం వర్తిస్తుందా అన్న ప్రశ్నకు సమాధానంగా, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ విషయాన్ని నిర్ణయించాలని డాక్టర్ శ్రీమాలి అన్నారు.

పిల్లాంగ్, డిసెంబరు 4

తిలాగాంప్, భోలాపేటా ప్రాంతాలపై పాక్ దళాలు తమ కాల్పులను ఇంత వరకు విరమించ లేదని అస్సాం ప్రభుత్వం నేడు ప్రకటించినది.

మూడవ స్పుత్నిక్ వాహక రాకెట్ పతనం?

ఫార్న్‌బరో (ఇంగ్లండ్) డిసెంబర్ 4

రష్యావారి మూడవ స్పుత్నిక్‌ను అంతరిక్షంలోకి మోసుకొని వెళ్ళిన వాహక రాకెట్ నిన్న సాయంకాలం 5 గంటలకు (గ్రీన్‌విచ్ కాలమానం) నేలకూలి ఉండాలని రాయల్ వైమానిక సంస్థకు చెందిన డాక్టర్ డెస్మండ్ కింగ్-హేలా నేడు ప్రకటించారు.

సిరియాపై ఫిర్యాదుకు ఇజ్రాయిల్ నిర్ణయం

జెరూసలెం, (ఇజ్రాయిల్) డిసెంబరు 4

సిరియా దురాక్రమణ చర్యకు విరుద్ధంగా భద్రతామండలికి ఫిర్యాదు చేయాలని ఇజ్రాయిల్ ప్రభుత్వం ఐక్యరాజ్యసమితిలోని తమ ప్రతినిధి అబ్బా ఎబాన్ ఆదేశించినట్టు నేడిక్కడ అధికారికంగా ప్రకటించబడినది.

ఇండియా రక్షణ విధానం వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 5

పాకిస్తాన్‌తో ఇప్పుడు గాని, రేపుగాని, ఆ తర్వాతగాని యుద్ధం వస్తుందని "నేను అనుకోవటం లేదని" ప్రధాని నెహ్రూ డు లోక్ సభలో అన్నారు.

అయితే దాన్ని పూర్తిగా త్రోసివేయటానికి వీలులేదు. అవాంతరానికి సిద్ధపడి ఉండాలని ఆయన అన్నారు.

"యుద్ధం వస్తుందని అనుకోను. ఎందువల్లనంటే పాక్ ప్రజలుగాని, పరిపాలకులుగాని అటువంటి పనికి దిగేటంత అవివేకులు కారు. ఇక మనం అయితే అటువంటి పనికి ఎన్నటికీ సిద్ధపడం. కాని ఒకవేళ భయంకరమైన పరిస్థితి ఏదైనా ఏర్పడి యుద్ధం సంభవించినట్టయితే పార్లమెంట్ సభ్యులుగాని, లేక ఇతరులు మరెవరైనాగాని ఆందోళన పడతారని నేను అనుకోను" అన్నారు శ్రీ నెహ్రూ.

ఇండియా రక్షణ విధానం కేవలం మనల్ని మనం రక్షించుకోవటం మీదనే గాని, ఒకరికి హానిచేయటం మీద ఆధారపడలేదని శ్రీ నెహ్రూ అన్నారు. రాజకీయంగా చెప్పాలంటే ఇతర దేశాలతో స్నేహసంబంధాలు నెరపుకోవటం అనే విధానంతో అది ఏతచేయబడిందని ఆయన అన్నారు. అన్నిటి కంటె అదే పెద్ద రక్షణ. పైగా మరొక ముఖ్య విషయం ఏమిటంటే ఇటు రక్షణకీ, ఇతర ప్రయోజనాలకీ గాను భారత ప్రభుత్వం ఒక పారిశ్రామిక కేంద్రాన్ని నిర్మించుకోవటానికి యత్నిస్తున్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

"ఏదేశమైనాసరే ఆయుధాలను తానే ఉత్పత్తి చేసుకోవాలి. అసలైన రక్షణ అందులోనే ఉన్నది. ఇతర దేశాలనుంచి మేలిరకం ఆయుధాలను దిగుమతి చేసుకొనటానికి బదులు రెండవరకం అయినప్పటికీ వాటిని స్వంతంగా ఉత్పత్తి చేసుకొనటం మంచిది. ఆయుధాల విషయంలో మన విధానం అదే. ఇతర దేశాలలో తయారౌతున్న గొప్పగొప్ప ఆయుధాలను మనం కోనుక్కోలేం. ఇతర దేశాల నుంచి ఎప్పుడైనా కొనుక్కొంటే వారు వదిలివేసిన ఆయుధాలను మాత్రమే. కొత్తవాటికోసం వెడతారు కనుక పాతవాటిని అమ్మివేస్తారు" అని అన్నారు శ్రీ నెహ్రూ.

"అణుయుద్ధం వస్తే ఏ దేశంగాని అణ్వస్త్రాలను ప్రతిఘటించి పోరాడలేదు. మనం అసలు పోరాడలేం. మన దగ్గర అణ్వాయుధాలను మచ్చుకు ఒక్కటైనా ఉంచుకునే ఉద్దేశం మనకి లేదు. అయితే అణుయుద్ధంలో సైతం దానినుంచి రక్షించుకోవటానికి మార్గం లేకపోలేదు. కనుక మన ఆలోచన "డిఫెన్స్" మీదనే తప్ప "అఫెన్స్" మీద ఉండదు. డిఫెన్స్‌కీ, అఫెన్స్‌కీ మధ్య గీత గీయటం నిజానికి కష్టమే. అయినప్పటికీ ఒక వ్యత్యాసం ఉన్నది. వేలకొలది మైళ్ళదూరం వెళ్ళి అక్కడ బాంబులు వేసివచ్చే బాంబర్లు మనకి అక్కర్లేదు. అటువంటివి పొందగలిగే అవకాశంకూడా మనకి లేదు. మనం ఉంచుకునేదల్లా అవసరం వచ్చినప్పుడు మన సరిహద్దులకు చేరువలో పనిచేయగలిగిన ఆయుధాలు మాత్రమే. సేనలు, నౌకా, వైమానికదళాలను అవసరమైన ఆయుధాలతో సన్నద్ధం చేసిఉంచటానికి ఈసూత్రం వర్తిస్తుంది" అని శ్రీ నెహ్రూ అన్నారు.

పాకిస్తాన్‌కు ఇతర దేశాలవారు సైనిక సహాయం అందజేస్తుండటం మూలంగా మిలటరీ బడ్జెట్‌పై భారత దేశం ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టవలసి వస్తున్నది. బందరేడు ఇతర దేశాల నుంచి విమానాలను కూడా చాలా కోనుక్కోవలసి వచ్చినది. ఎందువల్లనంటే విదేశ సైనికసహాయం అన్నది నిత్యం మన ఆలోచనల్లో ఉంటున్నది. అది యుద్ధానికి దారి తీయవచ్చునేమో అన్న భయం కూడా మనలో ఉన్నది. ఇటువంటి భయాన్ని కొన్ని సందర్భాలలో లెక్కచేయకపోయినప్పటికీ పూర్తిగా దాన్ని పట్టించుకోకపోవటం మంచిది కాదనీ, అందువల్లనే పారిశ్రామిక అభివృద్ధికై వినియోగించుకోవటానికి సహాయపడే డబ్బును మరో మార్గానికి మరలించవలసి వస్తున్నదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

శాస్త్రవిజ్ఞానరంగంలోను, సాంకేతిక రంగంలోను సంభవించిన అభివృద్ధి దృష్ట్యా రక్షణ వ్యయానికి సంబంధించి ప్రస్తుతం మనం అనుసరిస్తున్న పద్ధతిని పరిశీలించి అవసరమైన మార్పులు సూచించటానికిగాను పార్లమెంటు సభ్యులు, సాంకేతిక నిపుణులతో కూడిన ఒక కమిటీ వేయాలని శ్రీ బరూఆ ప్రవేశ పెట్టిన ఒక అనధికార తీర్మానంపై ప్రసంగిస్తున్న సందర్భంలో శ్రీ నెహ్రూ పై అభిప్రాయాలను వెల్లడించారు.

విదేశ వ్యవహారాలపై 15 వ తేదీన రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 5

విదేశ వ్యవహారాలపై రాజ్యసభలో డిసెంబర్ 15 వ తేదీన చర్చ జరుగుతుందని నేడు ప్రకటించ బడినది. వచ్చే మంగళవారం నాడు శ్రీ రాజ బహదూర్ గౌడ్ ప్రతిపాదించిన తీర్మానాన్ని పురస్కరించుకొని బెనారస్ యూనివర్శిటీవ్యవహారాలపై చర్చ జరుగ గలదు.

రాజకీయ పక్షాలకు కంపెనీల విరాళాలు

రాజ్య సభలో కమ్యూనిస్టు సభ్యుని బిల్లుపై చర్చ

న్యూఢిల్లీ, డిసెంబర్ 5

పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు రాజకీయపక్షాలకు విరాళాలివ్వకుండాకంపెనీల చట్టాన్ని తగువిధంగా సవరించే నిమిత్తం కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్త ప్రతిపాదించిన బిల్లుపై నేడు రాజ్యసభలో చాలాసేపు చర్చ జరిగినది.

కంపెనీలచట్టాన్ని సవరించటానికి వచ్చే బడ్జెట్ సమావేశం నాటికైనా ప్రభుత్వం బిల్లుతేగలదని వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి హామీఇచ్చినమీదట శ్రీభూపేష్ గుప్త తన బిల్లును ఉపసంహరించుకొన్నారు. విరాళాలకు సంబంధించిన సెక్షన్‌ను తాము సవరించనున్నామనీ, ఆ సమయంలో శ్రీ గుప్త తన అభిప్రాయాలను స్పష్టం చేయవచ్చుననీ శ్రీ శాస్త్రి అన్నారు.

ఈ రోజు నాలుగున్నర గంటలసేపు జరిగిన సభ సమావేశంలో అధిక కాలం శ్రీ గుప్త ప్రసంగానికే వినియోగించబడినది. ఆయన రెండు గంటల ఇరవై నిమిషాలసేపు మాట్లాడారు. పెక్కుమంది కాంగ్రెస్ సభ్యులు కూడా శ్రీ భూపేష్ గుప్తప్రభావాన మాట్లాడారు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

శ్రీకాకుళం జిల్లాలోని పైడిగామ్ ప్రాజెక్టును మంజూరు చేసే విషయమై ప్రభుత్వం పరిశీలన జరుపుతున్నదని ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

పైడిగామ్ ప్రాజెక్టును నిర్మించాలని శ్రీకాకుళం జిల్లా, సోంపేట తాలూకా ప్రజలు విజ్ఞాపన చేసుకొన్నారా? అని శ్రీ బి. శ్రీరామమూర్తి ప్రశ్నించగా మంత్రి అవునని సమాధానమిచ్చారు. ఆ మేమొరాండంపై ఏం చర్య తీసుకొన్నారని ప్రశ్నించగా, ఈ విషయం ముందే ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది గనక మెమొరాండంపై చర్య తీసుకోవలసిన అవసరం లేదని ఆయన అన్నారు.

అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ ప్రాజెక్టు క్రింద 8500 ఎకరాలకు సామి సేద్యం చేయవచ్చునని అంచనా వేయబడిందన్నారు. ఈ 8500 ఎకరాల కోసంచి చాలా భాగం ప్రస్తుతం బీడుగా ఉన్నదని ఆయన అన్నారు.

అందోలులో హరిజనులకు వసతి గృహాలు

శ్రీ బస్వ మాణయ్య ప్రశ్నకు విద్యామంత్రి తరఫున సమాధానమిస్తూ, శ్రీ నరసింగరావు అందోలు తహసీలు, మారుచుగుంట గ్రామంలో హరిజనులకు వసతిగృహాలకోసం స్థలం నిర్ణయించటం జరిగిందని అన్నారు. ఈ భూములను స్వాధీనపరచుకొనటానికి హైదరాబాద్ భూముల స్వాధీన కరణ చట్టం క్రింద చర్యలు తీసుకోబడుతున్నట్టు ఆయన తెలిపారు.

మంచినీటి బావుల నిర్మాణం

ఆ సభ్యుడే అడిగిన మరో ప్రశ్నకు సమాధానమిస్తూ మెదక్ జిల్లాలోని గజ్లపల్లి, కోత్వాలుపల్లి, రేగోడు, పుఖ్తలక్ష్మీపురం గ్రామాల వెనకబడిన తరగతులవారు తమ గ్రామాలలో మంచినీటి బావులు నిర్మించాలని విజ్ఞాపన చేసుకొన్నట్టు, ఆ విషయాన్ని ఆయా జిల్లాబోర్డులకు, సాంఘిక సంక్షేమ బోర్డులకు అప్పగించినట్టు మంత్రి తెలిపారు. వెనకబడిన తరగతులవారికి మంచినీటి సౌకర్యం కల్పించటానికి సాంఘిక సంక్షేమశాఖలో ధనం కేటాయించ బడలేదని ఆయనఅన్నారు.

గ్రామీణ గృహనిర్మాణ పథకాలు

గ్రామీణ గృహనిర్మాణ పథకాలకు

(మిగతా 4 వ పేజీ)

బహుళ ప్రయోజనాహారం తయారు చేయడానికి కార్ఖానా

న్యూఢిల్లీ, డిసెంబర్ 5

బహుళ ప్రయోజనాహారాన్ని తయారు చేయడానికి ఒక కార్ఖానాను ఇండియాలో నెలకొల్పే విషయం పరిశీలనలో ఉందని ఆహార శాఖ ఉపమంత్రి శ్రీ ఎ.ఎమ్. థామస్, రాజ్యసభలో మొన్న నవంబర్ 3 వ తేదీనాడు శ్రీ ఎమ్. వాలియుల్లా అడిగిన ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

మైసూరులోని కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధనా సంస్థలో ప్రయోగాత్మకంగా ఒక చిన్న కార్ఖానా ఏర్పాటు చేయబడిందనీ, ఇందులో రోజుకు సుమారు అరటన్ను ఆహారం ఉత్పత్తి అవుతోందనీ ఆయన వివరించారు.

రామగిరి ప్రాంతంలో బంగారం పొరలు

హైదరాబాద్, డిసెంబర్ 5

అనంతపురం జిల్లాలోని రామగిరి ప్రాంతంలో పడుమైళ్ళ లోపున, బంగారం భస్మాలు, కాగల ఖనిజ పొరలు ఉన్నదని నేడు అసెంబ్లీలో రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ఒక ప్రశ్నకు సమాధానంగా వెల్లడించారు.

పన్నులభారం తగ్గించే అవకాశం లేదు

ప్రజల దుస్థితిని దృష్టిలో ఉంచుకుని ఆలోచించాలని పారిశ్రామికులకు శ్రీ మొరార్జీ దేశాయ్ ఉద్బోధ

కలకత్తా, డిసెంబర్ 5

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిచట జరిగిన భారత వాణిజ్యమండలి సమాఖ్య సమావేశంలో ప్రసంగిస్తూ పారిశ్రామికులకు, వ్యాపారస్తులకు పన్నుల భారం తగ్గింప బడుతుందని వాగ్దానం చేయటం కష్టమన్నారు.

అసలు పన్నుల భారాన్ని తగ్గించే పని తనది కాదని, అది ప్రభుత్వం చేతులో ఉన్నపని అని, ఏదో తగ్గించటం జరుగుతుందని తాను ప్రకటించినా, అది అమలు పరుపబడుతుందన్న హామీని మాత్రం తాను ఇవ్వలేనని కూడా శ్రీ దేశాయ్ వెల్లడించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"వ్యయం పన్నును గురించి వ్యాపారస్తులు సరిగా అర్థం చేసుకోవటం జరగలేదు. ఆపన్ను, ప్రభుత్వాదాయాన్ని పెద్దగా పెంచాలన్న దృష్టితో కంటె వ్యయాన్ని తగ్గించాలన్న దృష్టితోనే విధింపబడినది.

"అవసరం అయినంతవరకు తేయాక పరిశ్రమ మీది పన్నులభారాన్ని తగ్గించటం జరిగింది. ఆ పరిశ్రమకు ఇంకా మరికొంత భారం తగ్గించవలసి ఉన్నపటంలో ప్రభుత్వం ఆ పని చేయటానికి తయారుగా ఉంది.

"అతి చురుకుగా అభివృద్ధి చెందుతున్న ఇండియావంటి దేశంలోపన్నులు పెంచటం అన్నది తప్పనిసరిగా జరుగుతుంది. మనం విదేశాల నుంచి రుణాలు తెచ్చుకున్నా, వాటిని మనం తిరిగి చెల్లించవలసి వస్తుంది. దానివల్ల, ప్రత్యక్షంగాగాని, పరోక్షంగా గాని పన్నులు విధించటం ఒక్కటే ప్రభుత్వాదాయాన్ని పెంచే మార్గం.

"విదేశీయుల పెట్టుబడులను అంగీకరించటం ద్వారా మరం కొంత ముడుకు పోవచ్చు. కాని, చివరకు పెట్టుబడి ఏదైనాసరే ఆ దేశానికి చెల్లించవలసే ఉంటుంది. కాకపోతే, లాభా

(మిగతా 4వ పేజీలో)

రాష్ట్రంలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన

నేందానికి రాష్ట్ర ప్రభుత్వం గట్టి విజ్ఞప్తి చేసినట్టు వార్త

హైదరాబాద్, డిసెంబర్ 5.

ఆంధ్ర ప్రదేశ్‌లో ఒక ఇనుము, ఉక్కు ఫ్యాక్టరీని స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని గట్టిగా కోరినట్టు నేడిక్కడ తెలియవచ్చినది.

ఆంధ్రప్రదేశ్‌లో బొగ్గు, సున్నపు రాళ్లు, ముడిమేంగనీస్, పెరోమేంగనీస్, ఇటుకలు తయారుచేసే మట్టి, డాలమైట్ విరివిగా లభిస్తాయి గనక అలాటి ప్రాజెక్టును స్థాపించటానికి ఇదిచాలా అనువైన ప్రదేశమని కేంద్రానికి తెలుపబడిందట.

ఈ ఫ్యాక్టరీని గోదావరికి సమీపంలో తెలకొల్పినట్టయి తేనీరు, విద్యుచ్ఛక్తి సరఫరా సౌకర్యంగా ఉంటుందని కేంద్రానికి చెప్పబడినట్టు తెలుస్తున్నది.

ఈ ప్రాజెక్టును రెండు దశలలో అమలుపరచవచ్చు. మొదటిదశలో 25 వేల టన్నుల నాణ్యమైన ఉక్కును ఉత్పత్తిచేసే విభాగము, రెండవ దశలో పరికరాలకు పనికివచ్చే ఉక్కు 12 వేల టన్నులు, స్టెయిన్‌లెస్ స్టీలు మొదలగు వాటికి పనికివచ్చే ఉక్కు 13 వేల టన్నులు ఉత్పత్తిచేసే విభాగము నిర్మించవచ్చు.

ఈ ప్రాజెక్టుతోపాటు తక్కువ ఉష్ణోగ్రతతో బొగ్గును కార్బనైజ్ చేయటానికి సంబంధించిన పథకం కూడా ఒకటి పరిశీలనలో ఉన్నదని, ఇది క్రిప్ రాన్ పద్ధతిపై ఉక్కునుఉత్పత్తి చేయటానికి సహాయకరంగా ఉంటుంది. సింగరేణి కాలరీలలో కోక్ చేయటానికి వీలులేని బొగ్గు మాత్రమే లభ్యమవుతుంది. పై పద్ధతి ఫలితంగా ఈలోపం దూరమవుతుంది.

లండన్, డిసెంబర్ 5

అత్యవసర పరిస్థితి ముగిసే వరకు సుడాన్‌లోని కొన్ని ట్రేడ్ యూనియన్‌లను, తదితర సంఘాలను నిలివేయటానికి నూత్న సుడాన్ ప్రభుత్వం నిశ్చయించుకొన్నది.

రాష్ట్ర అమ్మకం పన్ను చట్టం సవరణ బిల్లు

అసెంబ్లీలో ఆమోదం

హైదరాబాద్, డిసెంబర్ 5

ప్రస్తుత సంవత్సరంలో సమర్పించబడిన కేంద్ర అమ్మకం పన్ను చట్టంతో రాష్ట్ర అమ్మకం పన్ను చట్టం అనుగుణంగా ఉండేటట్టు చేయటానికి గవర్నర్ జారీ చేసిన

విశ్వావసు నామ సంవత్సరం
శనివారం, డిసెంబర్ 6, 1958
కార్తీక బహుళ దశమి
దశమి ఉ॥ 10-17
హస్త సా॥ 8-51
వర్జ్యం రా॥ 11-17 తెల్ల 12-47 కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం 4903
మేనేజ్‌మెంట్ 4950

శనివారం, డిసెంబర్ 6, 1958

సైప్రస్ సమస్య

సైప్రస్ సమస్యకు సంబంధించి సమితి రాజకీయ సంఘంలో అభిప్రాయ సమన్వయానికై సాగుతున్న కృషి ఫలించలేదు. రాజీమార్గ మేదీ కను చూపు మేరలో కనపడటం లేదని కూడా సమితి వర్గాల నుంచి వెలువడిన వార్తలు తెలుపుతున్నవి.

అసలు సైప్రస్ సమస్య నిజ స్వరూపం ఏమిటి? సామ్రాజ్య వాదుల చరిత్ర తెలిసిన వారికి ఇది సులభంగా ఊహించుకోగలిగిన విషయమే. ముందు ఒక దేశంలో అడుగు పెట్టి, క్రమేణా దానిని ఆక్రమించు కోవటం, తర్వాత అక్కడి ప్రజలలో జాతీయ భావం ప్రబలి తిరుగుబాటు లేవనెత్తితే అల్పసంఖ్యాకులకీ, అధిక సంఖ్యాకులకీ మధ్య చీలికలు పెట్టి దేశాన్ని రెండుగా విభజించటానికి ప్రయత్నించటం ద్వారా తమ ఉనికిని అక్కడ మరికొన్నాళ్లు సాగించుకోవటం—ఇదీ వారు చేసే పని. బ్రిటిష్‌వారి చేతుల్లో నలిగిన అనేక ఇతర వలస దేశాలలో మాదిరి సైప్రస్ విషయంలో కూడా ప్రస్తుతం ఇదే జరుగుతున్నది.

అల్ప సంఖ్యాకులైన టర్కీ జాతీయుల అభిప్రాయాన్ని ఆసరా చేసుకొని సైప్రస్‌ను విభజించాలని బ్రిటన్ పట్టు పడుతున్నది. సైప్రస్‌ను రెండు ముక్కలుగా చేసి గ్రీక్, టర్కీ జాతీయుల మధ్య దాని నిని పంచితేనే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదని అలెన్ నోబుల్ వాదిస్తున్నాడు. సైప్రస్‌ను విభజించకుండా దానికి స్వయం పరిపాలనాధికారాన్ని ప్రసాదిస్తే దేశంలో అంతర్యుద్ధం చెలరేగుతుందట.

సైప్రస్‌ను విభజించటానికి సంబంధించి బ్రిటిష్‌వారు చేసే వాదనల్లో 'రెండు కాలనీల' సిద్ధాంతం కూడా విన వస్తున్నది. సైప్రస్‌కు ఒకప్పుడు రెండు అస్తిత్వాలు ఉన్నట్టు, వారు మాట్లాడుతున్నారు.

కాని భారత ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ కృష్ణమీనన్ సూటిగా చెప్పాలంటే సైప్రస్ చరిత్రలో అటు వంటి సంఘటన ఎన్నడూ సంభవించలేదు. సైప్రస్ ఎప్పుడూ కూడా ఒక ఖండంగానే ఉన్నది. మూడు, నాలుగువేల యేళ్లుగా ఉన్న పరిస్థితిని మరిచి పోటం, ఈ మధ్య ఏర్పడిన పరిస్థితిని మాత్రమే దృష్టిలో ఉంచుకొని మాట్లాడటం అసమంజసం. ఇక టర్కీ సంబంధాన్ని గూర్చి చెప్పాలంటే లాసెన్ ఒడంబడిక పరిహారం సైప్రస్‌పై తన హక్కులను టర్కీ వదులుకొన్నది. టర్కీ తన సార్వభౌమత్వానికి సంబంధించిన [illegible] సైప్రస్‌లో పదలలేదు. టర్కీ తర్వాత బ్రిటన్ సార్వభౌమాధికారాన్ని వశం చేసుకొన్నది. కనుక సైప్రస్ సమస్య కేవలం బ్రిటిష్ వారికే, సైప్రియట్‌లకు సంబంధించిన సమస్య. దాన్ని ఆ ప్రాతిపదిక మీదనే పరిష్కరించటానికి పూనుకోవాలే గాని టర్కీ పేరుతో, సైప్రస్‌లో అల్ప సంఖ్యాకులుగా ఉన్న టర్కీ జాతీయుల పేరుతో సైప్రస్‌ను విభజించాలని వాదించటం సైప్రస్‌కు స్వాతంత్ర్యం ఇవ్వకుండా ఎగవేయాలన్న కుట్రతోనే తప్ప మరేమీ కాదు. తెలుపుతుందిగాని, అలెన్ నోబుల్ ఘోషిస్తున్నట్టు సైప్రస్ శ్రేయస్సుకై పాటుపడటమే బ్రిటిష్‌వారి ఆశయం అన్న విషయాన్ని ఎంతమాత్రం ప్రతిబింబించదు.

కృష్ణ మీనన్ అన్నట్టు "సైప్రస్ సైప్రస్ ప్రజలది." వారి కోరికకు అణుగుణ్యంగా దానికి స్వయం పరిపాలనాధికారాన్ని ప్రసాదించి ఇప్పుడైనా వెనక్కు తప్పుకోవటం బ్రిటిష్‌వారి విధి. సైప్రస్‌లో అంతర్యుద్ధం చెలరేగి, నిర్ధూమ ధామం కాకుండా ఉండాలంటే వెంటనే వారు దానికి అంగీకరించాలి.

గాజా ప్రాంతంలోని భారతీయ పారాట్రూప్‌దళం

స్వదేశానికి ప్రయాణం

పోర్టుసైడ్, ఈజిప్టు, డిసెంబర్ 4

ఐక్యరాజ్యసమితి అత్యవసర సేనలో భాగమైన భారత ప్యారాట్రూప్ బటాలియన్ ఒకటి ఈరోజున ఇక్కడినుంచి నౌకలో స్వదేశానికి ప్రయాణమై వెళ్ళనది. ఈ బటాలియన్ గాజాప్రాంతంలో ఒకసంవత్సరం పనిచేసినది.

ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధికారులు ఈ రోజున బటాలియన్ అధికారుల గౌరవార్థం విందు ఏర్పాటుచేశారు. ఇజ్రాయిల్ సరిహద్దు దాటుకొనిఉన్న గాజా ప్రాంతంలో శాంతిని పరిరక్షించటంలో ఈ బటాలియన్ నిర్వహించిన పాత్రను వారు ప్రశంసించారు. ఈబటాలియన్‌కు ఆ అధికారులు ఒక వెండిపళ్ళెంకూడా బహూకరించారు.

ఈ సమావేశానికి హాజరైన సమితి అత్యవసరసేన అధిపతి భారతీయ బటాలియన్ సామర్థ్యాన్ని ప్రశంసించారు.

సైప్రస్ పరిపాలనకు తాత్కాలిక ఏర్పాట్లు

తుది పరిష్కారాన్ని కనుగొనటానికి కమిటీని నియమించాలని సిఫార్సు

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 4

సైప్రస్‌ద్వీపం పరిపాలనకు తాత్కాలికఏర్పాట్లుచేసి, ఆసమస్యకు తుది పరిష్కారం కనుగొనటానికి ఒకకమిటీ నియామకాన్ని కోరాలని జనరల్ అసెంబ్లీకి సలహాఇస్తూ రాజకీయ సంఘం నేడొక తీర్మానాన్ని ఆమోదించినది.

తీర్మానానికి అనుకూలంగా 31, వ్యతిరేకంగా 22 ఓట్లురాగా 28 దేశాలు తటస్థంగా ఉండిపోయినవి.

బ్రిటన్, టర్కీలు తీర్మానానికి అనుకూలంగా ఓటుచేశాయి. ఇరాక్ ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని గ్రీస్ వ్యతిరేకించినది.

ఘనా, గినీల ఏకీకరణకు ఏర్పాట్లుపూర్తి

కోనాక్రీ, గినీ, డిసెంబర్ 4

ఘనా, గినీ ఏకీకరణకు ఏర్పాట్లు చేస్తున్న నిపుణులు తమ "పని ఉభయ ప్రతినిధివర్గాలకు సంతృప్తికరంగాపూర్తి అయింది"ని అన్నారు.

తమలపాకుల పరిశోధన కేంద్రం

కడపజిల్లాలో రు 1,48,640 ల ఖర్చుతో 1958-59 నుండి 5 సంవత్సరములపాటు తమలపాకుల పరిశోధన కేంద్రం ఏర్పాటుచేయ నుద్దేశించిన పథకాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది.

విమాన రవాణా సర్వీసు

పారిశ్రామిక వివాదాల చట్టంలోని ప్రయోజనాలకొరకు రాష్ట్రంలోని సమాన రవాణా సర్వీసును 2-12-58 నుండి 6 నెలలవరకు ప్రజోపయోగకర సర్వీసుగా పరిగణిస్తూ ప్రభుత్వం ప్రకటించింది.

మలయాలో రాష్ట్రపతి కార్యక్రమం

కౌలాలంపూర్, డిసెంబర్ 4

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ డిసెంబర్ 8 వ తేదీ శనివారంనాడు కౌలాలంపూర్‌కు వస్తారు.

స్వతంత్ర మలయాను దర్శించే ప్రథమ రాజ్యాధినేత రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్.

శ్రీ రాజేంద్ర ప్రసాద్ తమ స్వంత విమానమైన "రాజహంస"లో డిసెంబర్ 8 వ తేదీ సాయంత్రం 4 గంటలకు కౌలాలంపూర్ విమానాశ్రయంలో ప్రవేశిస్తారు. ఆయన విమానంలో నుంచి బయటకు వచ్చి మలయారాజుకు దర్శనమిచ్చే సందర్భంలో 21 ఫిరంగులు పేల్చబడతాయి.

మలయారాజు రాష్ట్రపతిని సందర్శించే సమయంలో సెలంగార్ సుల్తాన్ మలయా ప్రధాని కూడా ఆయనతో పాటు ఉంటారు.

అనంతరం రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ మలయా సైనికులు సమర్పించే గౌరవాభి వందనం స్వీకరిస్తారు.

ఆ తరువాత వారు అతిథులకు ఏర్పాటు చేయబడిన రాజభవనానికి వెడతారు. వారు రాజభవనం చేరుకోగానే తిరిగి సైనికాభి వందనం ఇవ్వబడుతుంది.

శ్రీ రాజేంద్ర ప్రసాద్ మలయాలో రెండు రోజులపాటు ఉంటారు. ఆ సమయంలో ఆయన గౌరవార్థం మలయా రాజు విందు ఏర్పాటు చేస్తారు.

ఆ తరువాత రాష్ట్రపతి అచటి తగరం గనిని, రబ్బర్ తోటను దర్శిస్తారు.

రెండవ రోజున మలయారాజు గౌరవార్థం రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ఒక విందును ఏర్పాటు చేస్తారు. ఆ విందులో పాల్గొనే 80 మంది అతిథులకు అప్పుడే ఆహ్వానాలు కూడా పంపబడినాయి.

ఆ సాయంత్రం మలయా ప్రభుత్వం యిచ్చే విందుకు రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ హాజరవుతారు. ఆ విందు సందర్భంలో మలయా, చైనా, భారతదేశాల వైజ్ఞానిక ప్రదర్శనలు జరుగుతాయి.

డిసెంబరు 8 వ తేదీ ఉదయాన కౌలాలంపూర్‌లో బయలుదేరి, సింగపూర్ వెళ్ళి, అ వెంటనే ఇండొనీషియాకు వెడతారు.

మలయాలో నివసిస్తూ, ఈమధ్యనే మలయా పౌరహక్కులు సంపాదించుకున్న వేలాది భారతీయులు రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌ను కౌలాలంపూర్ విమానాశ్రయంలో సందర్శించే ఏర్పాట్లు చేయబడినాయి.

క్రీస్తుపూర్వం నాల్గవ శతాబ్దినాటి నాణేలు

మద్రాసు మ్యూజియమ్‌లో ప్రదర్శన

మద్రాసు, డిసెంబరు 3

మైసూర్ సుల్తానులయిన హైదరాలీ, టిప్పు సుల్తాన్‌ల కాలంనాటివగోడాలు, రూపాయలు, తిరిగి రాజ్యాన్ని పొందిన కృష్ణరాజవడయార్ కాలంనాటి వగోడాలు, మరికొన్ని ఇండో-బ్రిటిష్‌వగోడాలు మద్రాసు మ్యూజియమ్‌లోని నాణేల విభాగంలో కొత్తగా చేర్చబడినవి.

ఇవికాక భారత దేశంలో ఇంతవరకు లభ్యమైన నాణేలన్నింటిలోకిపాతవైన వెండి పురాణనాణేలు కూడా ఈ విభాగంలో చేర్చబడినవి. మధ్యన రంధ్రం చేయబడి ఉన్న ఈ పురాణ నాణేలు క్రీస్తుపూర్వం నాల్గవ శతాబ్ద నాటివి. తుగ్లక్ సుల్తాన్ మహమ్మద్ బిన్ తుగ్లక్ కాలంనాటి వెండి, బంగారు నాణాలు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మ్యూజియమ్‌కు బహూకరించినది. ఇవన్నీ కాక విజయనగర సామ్రాజ్యపు శ్రీ కృష్ణదేవరాయల కాలం నాటి నాణెం ఒకటి ఖరీదుచేసి మ్యూజియంలో పెట్టబడింది.

భారతీయ కళాకారుల ప్రతినిధి వర్గం

రష్యా, తదితర దేశాల పర్యటన

న్యూఢిల్లీ, డిసెంబరు 4

భారతీయసాహిత్యం, సంగీతం, నృత్యం కళలు, రంగస్థల వైపుణ్యంలో ప్రముఖులైన ఐదుగురు సభ్యులతో కూడిన ఒక భారతీయ ప్రతినిధివర్గం ఈనెల 4వ తేదీన న్యూఢిల్లీలో బయలుదేరి ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ విమానంలో రష్యా వెళ్ళారు. సోవియట్ రష్యా, పోలెండు, జెకోస్లొవాకియా, యుగోస్లావియాల ప్రభుత్వాలు ఈ ప్రతినిధి వర్గాన్ని ఆహ్వానించాయి. వీరు ఆ దేశాలలో ముత్తం ఆరువారాలు పర్యటిస్తారు.

మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీ ఆంగ్ల శాఖా శాఖ మాజీ అధిపతి ప్రొఫెసర్ కె. స్వామినాథన్ ఈ ప్రతినిధి వర్గానికి నాయకుడు. ఈ ప్రతినిధివర్గంలోని ఇతర సభ్యులు:- ప్రొఫెసరు వి. ఆర్. దియోధర్, ప్రిన్సిపాల్, ఇండియన్ స్కూల్ ఆఫ్ మ్యూజిక్, బొంబాయి; శ్రీ శంభుమిశ్ర, నటుడు, కలకత్తాలోని బహురూపి ట్రూపు దర్శకుడు, స్థాపకుడు, శ్రీ మోహన్ కుమార్, నృత్య శాఖాధిపతి బరోడా విశ్వవిద్యాలయం; డాక్టర్ సూర్యకాంత్, సంస్కృతం, హిందీ, పాళీభాష లలో ప్రముఖపండితులు, కాశీవిశ్వ విద్యాలయం హిందీ, పాళీభాషల శాఖాధిపతి.

ఈప్రతినిధులు తాము వెళ్ళే దేశాలలో తమ తమ రంగాలకు చెందిన సంస్థలను, ప్రముఖులను సందర్శిస్తారు.

రిక్షాలో ఒకరికి మించి కూర్చొనటంపై నిషేధం

త్వరలో కొత్త నిబంధనలు అమలు పరచనున్నట్టు అసెంబ్లీలో హోంమంత్రి వెల్లడి

హైదరాబాదు, డిసెంబర్ 5

సైకిల్ రిక్షాలో ఒకరికంటె ఎక్కువ మంది ప్రయాణం చేయటాన్ని నిషేధిస్తూ హైదరాబాదు పబ్లిక్ కన్వయెన్స్ చట్టం ప్రకారం జంట నగరాలలో త్వరలోనే నిబంధనలు అమలు పరచబడగలవని అసెంబ్లీలో నేడు హోం మంత్రి శ్రీ కోండా వెంకట రంగారెడ్డిగారు అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ యెరుకు నాయుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ రంగారెడ్డి ముసాయిదా నిబంధనలు ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉన్నవని, త్వరలోనే అమలు పరచబడగలవని అన్నారు.

రిక్షాలో ఒకరికంటె ఎక్కువమందిని తీసుకొని పోరాదన్న ఉపనిబంధనలు దక్షిణ విశాఖపట్టణం, కృష్ణాజిల్లాలలో అమలుపరచక పోవటానికి కారణం ఆ సవరించబడిన నిబంధనలను లాంఛనప్రాయంగా రాష్ట్రగెజిట్‌లో ప్రచురించక పోవటమేనని ఆయనఅన్నారు. హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో పబ్లిక్ కన్వయెన్స్ చట్టం అమలులోఉంది. ఈ చట్టంక్రింద నిబంధనలు ఇంకా జారీచేయబడలేదు. ఈ చట్టంక్రింద రూపొందించబడిన నిబంధనలలో రిక్షాలో ఒకవ్యక్తిని మాత్రమే తీసుకువెళ్ళాలని, విధిస్తే ఒక నిబంధన చేయబడింది. వరంగల్ తదితర తెలంగాణాజిల్లాలకు, మద్రాసుఅద్దెబళ్ళ చట్టం, దాని ఉప నిబంధనలు విస్తరింపజేయటానికి చర్యలు గైకొనబడుతున్నాయి. ఈ లాంఛనాలు పూర్తికాగానే రాష్ట్రమంతటా ఒకే విధమైన పద్ధతి అమలు పరచబడుతుంది అని అన్నారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఈ నిర్బంధాలు కేంద్ర ప్రభుత్వం సలహాను పురస్కరించుకొని వర్తించబడుతున్నాయని ఆయన అన్నారు.

తోటపల్లిలో పోలీసు కాల్పులు

అంసెంబ్లీలో ప్రసక్తి

హైదరాబాద్, డిసెంబర్ 4

గత సంవత్సరం అక్టోబరు నెలలో తేదీన పోలీసులు పార్వతీపురంలో తోటపల్లి దగ్గర తుపాకులు కాల్చిన సంగతి నిజమేనని ముఖ్యమంత్రి శ్రీ బి. శ్రీరామమూర్తి ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు. "ఈ కాల్పులలో ఇద్దరు మరణించారు. కాల్పులు జరపడం న్యాయమేనని, అవసరానికి మించి కాల్పులు జరపబడలేదని ఆ సంఘటన విషయమై తరువాత విచారణ చేసిన ఫస్ట్‌క్లాసు మేజిస్ట్రేటు నిర్ణయించాడు" అని అసెంబ్లీలో ముఖ్యమంత్రి అన్నారు.

ఈ కాల్పులకు ముఖ్యమంత్రి కారణాలు వివరిస్తూ ఇలాన్నారు: ఆరుగురు సబ్ ఇన్‌స్పెక్టర్లు, నలుగురు హెడ్ కానిస్టేబిల్సు, 11 మంది పోలీసులు చింతలబెలగం గ్రామంపై దాడి చేశారు. ఆ గ్రామంలో పొలేళ్ళ పందాలు జరుగుతూ ఉండినవి. జూదమూ, దొంగతనం సారాకాచడమూ జరుగుతూ ఉండేది. ఇందువల్ల పోలీసు బృందం గ్రామంపై దాడి చేశారు, పోలీసులు కొంతమంది జూదరులను అరెస్టుచేశారు, వంతట 5 వేల మందితో కూడిన జనసమూహం దౌర్జన్యానికి దిగారు, పోలీసులపై రాళ్ళు విసిరారు. అంతట పోలీసులు తుపాకులు కాల్చారు. ఇద్దరు మరణించారు.

బావుల సబ్సిడీ పథకాలు

బావుల సబ్సిడీ పథకాల క్రింద బకాయి పడిన డబ్బును బావులను త్రవ్వడానికి ప్రయత్నం చేయని వారి నుంచి మాత్రమే వసూలు చేయాలనీ, ప్రతి బావిని స్వయంగా తనిఖీ చేసి తక్కిన సందర్భాలకు గూర్చి ప్రభుత్వానికి నివేదిక పంపాలనీ ప్రభుత్వం కలెక్టర్లకు ఉత్తరువులు జారీ చేసిందని శ్రీ కాసిరెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి తెలిపారు. కలెక్టర్లనుండి వచ్చినవి పేదికలను ప్రభుత్వం పరిశీలించి, 1954 సెప్టెంబరు ఆఖరు లోపుగా సంతృప్తికరంగాపూర్తి చేయబడినబావులకు యిచ్చినసబ్సిడీఅప్పులనుసబ్సిడీలుగా మార్చడానికి ఉత్తరువు జారీ చేస్తున్నదని అన్నారు. దైవికమైన కారణాల వల్ల బావులలో నీరు పడకపోయినట్లయితే అప్పులను రాబట్టడం మానివేయబడుతున్నదనిమంత్రి తెలిపారు.

తామసిలో గ్రామ సేవకుల శిక్షణ శిబిరం

అదిలాబాదు కమ్యూనిటీ అభివృద్ధి బ్లాకులోని తామసి గ్రామంలో నవంబరు 25 నుండి 27 వరకు గ్రామ సేవక వ్యవసాయ నిపుణుల శిక్షణ శిబిరం నిర్వహించబడింది. సుమారు 50 మంది గ్రామసేవకులు హాజరై చర్చలలో పాల్గొన్నారు.

25 వ తేదీ ఉదయం జిల్లా వ్యవసాయ శాఖాధికారి జియాసులాబీద్దీన్ శిబిరప్రారంభోత్సవంచేశారు. స్థానిక అభ్యుదయ రైతు ప్రముఖులు శ్రీ రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రారంభోత్సవ సందర్భంలో వ్యవసాయాధికారి శిబిరమును పూర్తిగా ఉపయోగించుకొని ప్రయోజనం పొందవలసిందని శిక్షణార్థులను ఉద్బోధించారు. అనంతరం శ్రీ అరీఫ్ ఖాన్ (ఎం. ఎల్. సి.) ప్రసంగిస్తూ అభివృద్ధి కార్యక్రమాల్లో పిరిగా పాల్గొనవలసిందని అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు. తిరిగి తమగ్రామాలకు వెళ్ళినప్పుడు ప్రజలలో శ్రమదానంపట్లఆసక్తి కల్గించవలసిందనీ, ఆయన సూచించారు. అదిలాబాద్ బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రణాళిక కాలంలో బ్లాకులోజరిగే వివిధ కార్యక్రమాలను వివరించి-శీలవంతుడయిన, దక్షుడయిన నాయకుని, ఎన్నుకొనే హక్కు మనకుకలదు కదా! అట్టి సక్రమ విధానం వదలి,ఉద్రేకంతో కాంగ్రెసులో అంతః కలహములను సృష్టించుట క్షేమకరంకాదని మనవి చేస్తున్నాను.

"ఈ పరిస్థితులలో కాంగ్రెసు అధిష్టాన వర్గం వెంటనే కలుగచేసికొనితప్పు చేసిన వారిపై గట్టి చర్య తీసికొని, కాంగ్రెసుయొక్క ప్రతిష్టను కాపాడవలసిందిగా అధిష్టాన వర్గాన్ని అర్థిస్తున్నాను."

తిరుగుబాటు కాంగ్రెస్ వాదులకు శ్రీ సంబూరి విజ్ఞప్తి

రాష్ట్ర శాసన సభ్యులు శ్రీ సంబూరి శ్రీనివాసరావు నేడొక ప్రకటనలో ఈ విధంగా అన్నారు:

"శ్రీ సంజీవరెడ్డిగారిపై బాహాటంగా తిరుగుబాటు చేయాలని సభలద్వారా ఆందోళన చేయాలని మాజీమంత్రి శ్రీ చెన్నారెడ్డిగారు, మరికొంతమంది శాసన సభ్యులు చేసిన పత్రికా ప్రకటనలను చూసి విస్తుపోయాను. అనేక స్వాతంత్ర్యసమరాలలో పాల్గొని బాధ్యతగల మంత్రి పదవులు నిర్వహించిన ఐదుగురు మాజీ మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నట్లు పత్రికలద్వారా తెలుస్తున్నది. ఏ రాజకీయ పక్షంలోనైనా సరే, సభ్యులుగా నున్న వారందరు, మంత్రులు కాజాలరనే సత్యం విజ్ఞులైన ప్రతివారికీ తెలియ చేసినదే.

"పదయినా ఒక పాలసీ పైనగాని, సిద్ధాంతాలపైనగాని, అభిప్రాయ భేదములు రావచ్చును. వాటి సఫలత కొరకు పార్టీలో ఆందోళన చేయవచ్చును. కాని, కేవలం "మంత్రిపదవులు" అనే సమస్యపై క్రమశిక్షణా రహితంగా వ్యతిరేక రాజకీయ పక్షాల దోరణికి మించి" ఆందోళన చేయాలని" పత్రికా ప్రకటనలు చేయుట పార్టీ ప్రధాన సూత్రాల కేవిరుద్ధము. ఈ విధానము పార్టీకిగాని, కనీసం వారి ఇష్టసిద్ధికిగాని ఏవిధంగాను లాభించదు.

శ్రీ సంజీవరెడ్డిగారి నాయకత్వం పనికి రాదని గాని, లేక వారుకాంగ్రెసు ప్రభుత్వం ప్రతిష్టకు భంగకరంగా ప్రవర్తించినప్పుడు సోదర పార్టీ సభ్యులలో అట్టి అక్రమ చర్యలకు వివరించి-శీలవంతుడయిన, దక్షుడయిన నాయకుని, ఎన్నుకొనే హక్కు మనకుకలదు కదా! అట్టి సక్రమ విధానం వదలి,ఉద్రేకంతో కాంగ్రెసులో అంతః కలహములను సృష్టించుట క్షేమకరంకాదని మనవి చేస్తున్నాను.

"ఈ పరిస్థితులలో కాంగ్రెసు అధిష్టాన వర్గం వెంటనే కలుగచేసికొనితప్పు చేసిన వారిపై గట్టి చర్య తీసికొని, కాంగ్రెసుయొక్క ప్రతిష్టను కాపాడవలసిందిగా అధిష్టాన వర్గాన్ని అర్థిస్తున్నాను."

తోటపల్లిలో పోలీసు కాల్పులు

అంసెంబ్లీలో ప్రసక్తి

హైదరాబాద్, డిసెంబర్ 4

గత సంవత్సరం అక్టోబరు నెలలో తేదీన పోలీసులు పార్వతీపురంలో తోటపల్లి దగ్గర తుపాకులు కాల్చిన సంగతి నిజమేనని ముఖ్యమంత్రి శ్రీ బి. శ్రీరామమూర్తి ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు. "ఈ కాల్పులలో ఇద్దరు మరణించారు. కాల్పులు జరపడం న్యాయమేనని, అవసరానికి మించి కాల్పులు జరపబడలేదని ఆ సంఘటన విషయమై తరువాత విచారణ చేసిన ఫస్ట్‌క్లాసు మేజిస్ట్రేటు నిర్ణయించాడు" అని అసెంబ్లీలో ముఖ్యమంత్రి అన్నారు.

ఈ కాల్పులకు ముఖ్యమంత్రి కారణాలు వివరిస్తూ ఇలాన్నారు: ఆరుగురు సబ్ ఇన్‌స్పెక్టర్లు, నలుగురు హెడ్ కానిస్టేబిల్సు, 11 మంది పోలీసులు చింతలబెలగం గ్రామంపై దాడి చేశారు. ఆ గ్రామంలో పొలేళ్ళ పందాలు జరుగుతూ ఉండినవి. జూదమూ, దొంగతనం సారాకాచడమూ జరుగుతూ ఉండేది. ఇందువల్ల పోలీసు బృందం గ్రామంపై దాడి చేశారు, పోలీసులు కొంతమంది జూదరులను అరెస్టుచేశారు, వంతట 5 వేల మందితో కూడిన జనసమూహం దౌర్జన్యానికి దిగారు, పోలీసులపై రాళ్ళు విసిరారు. అంతట పోలీసులు తుపాకులు కాల్చారు. ఇద్దరు మరణించారు.

బావుల సబ్సిడీ పథకాలు

బావుల సబ్సిడీ పథకాల క్రింద బకాయి పడిన డబ్బును బావులను త్రవ్వడానికి ప్రయత్నం చేయని వారి నుంచి మాత్రమే వసూలు చేయాలనీ, ప్రతి బావిని స్వయంగా తనిఖీ చేసి తక్కిన సందర్భాలకు గూర్చి ప్రభుత్వానికి నివేదిక పంపాలనీ ప్రభుత్వం కలెక్టర్లకు ఉత్తరువులు జారీ చేసిందని శ్రీ కాసిరెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి తెలిపారు. కలెక్టర్లనుండి వచ్చినవి పేదికలను ప్రభుత్వం పరిశీలించి, 1954 సెప్టెంబరు ఆఖరు లోపుగా సంతృప్తికరంగాపూర్తి చేయబడినబావులకు యిచ్చినసబ్సిడీఅప్పులనుసబ్సిడీలుగా మార్చడానికి ఉత్తరువు జారీ చేస్తున్నదని అన్నారు. దైవికమైన కారణాల వల్ల బావులలో నీరు పడకపోయినట్లయితే అప్పులను రాబట్టడం మానివేయబడుతున్నదనిమంత్రి తెలిపారు.

నర్సింహాపురంలో హరిజన దేవాలయ ప్రవేశం

మునగాల పరగణా నర్సింహాపురం గ్రామంలో ప్రసిద్ధమైన కోదండ రామస్వామి ఆలయములో కార్తీక శుద్ధ పౌర్ణమి రోజు జరిగిన కళ్యాణోత్సవ సందర్భమున కోదాడు మండల కాంగ్రెసు అధ్యక్షులగు శ్రీ జి. చిన్నప్పయ్య యాజమాన్యమున హరిజన దేవాలయ ప్రవేశము జరుపబడినది. ఈ కార్యక్రమంలో శ్రీసంక్రాంతిరాములు గణపవరం మండల కాంగ్రెస్ సభ్యులు బొర్రా కోటయ్య, కనగాల శీతారామయ్య, ఆకుపాముల గ్రామసంఘాధ్యక్షులు శ్రీ జాన్ మహమ్మద్ మొదలగువారు పాల్గొన్నారు.

వ్యవసాయేతర ఆదాయాలపై గరిష్ఠపరిమితి నిర్ణయం

కాంగ్రెస్ సంస్థ పరిశీలించాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి ఉద్ఘాటన

మద్రాస్, డిసెంబర్ 4

దేశంలో భూవసతి గరిష్టపరిమితి నిర్ణయింపబడిన వెంటనే వ్యవసాయేతర ఆదాయాలమీద కూడా గరిష్టపరిమితి నిర్ణయింపబడటం జరగాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడిచ్చట ఉద్ఘాటించారు.

భూవసతికి గరిష్టపరిమితి నిర్ణయించే పథకానికి సంబంధించినపార్టీ ఆదేశాన్ని రాష్ట్రప్రభుత్వాలు అమలు పరుస్తూ ఉండగా కాంగ్రెస్ సంస్థ ఈవిషయం మీద ఆలోచన జరపాలని ముఖ్యమంత్రి సూచించారు.

కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారికి అంకితం చేయబడిన భూసంస్కరణలకు సంబంధించిన తెలుగుపుస్తకాన్ని ఆవిష్కరిస్తూ శ్రీ సంజీవరెడ్డిగారు పైవిధంగా అన్నారు.

ఈసమావేశానికి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ అధ్యక్షత వహించారు. పైసమావేశం దక్షిణ భారత పత్రికావిలేఖరుల సంఘం యాజమాన్యాన జరిగింది.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన భూ సంస్కరణబిల్లు నిర్విఘ్నంగా కొనసాగేటట్టు 1959 లో అది చట్టం చేయబడేటట్టు చూసే విషయంలో కాంగ్రెస్ అధిష్ఠాన వర్గాన్ని ఒప్పించ వలసిందిగా శ్రీ సంజీవరెడ్డిగారు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారిని అభ్యర్థించారు.

వ్యవసాయక భూముల పరిమితిని నిర్ణయించటం ముందుగా జరుగ వలసిన పని అని తాను అమోదించినా, వ్యవసాయేతర ఆదాయాలు ఇష్టం వచినట్టు పెరిగిపోతూ ఉంటే చూస్తూ ఉరుకోవటం పక్షపాతమని వ్యవసాయ దారులు అంటారన్న భయం తనకు లేక పోలేదని ఈ సందర్భంలో ముఖ్య మంత్రి అన్నారు.

పట్టణాలలో ఉన్న వారు, వారికి ప్రభుత్వ యంత్రాంగం మీద ఉన్న పలుకుబడిని వినియోగించుకుని తమ ఆస్తుల ఆదాయాల విషయంలో తగిన రక్షణలు పొందగలుగుతున్నర అభిప్రాయం భూస్వాములలో ఇప్పటికిప్పుడే ఉన్నదని, వ్యవసాయేతర ఆదాయాల మీద అనేక రకాల పన్నులు విధించబడాయని ఎంత చెప్పినా వారు విశ్వసించక పోవటమే కాక, భూ వసతిపైన విధింపబడే గరిష్ట పరిమితి కంటె ఆ విధమైన పన్నులు భరించటమే మేలని వారు భావిస్తున్నారని కూడా ముఖ్యమంత్రి తెలియ చేశారు.

ఆయన ఇంకా ఇలాఅన్నారు:

"అసలు సంపదను సృజించే వ్యవసాయదారులమీద మాత్రమే నిర్బంధాలను ప్రయోగిస్తూ, ఇతర మార్గాలను అనుసరించి కోటీశ్వరులయ్యే అవకాశం ఇతరులకు వదలివేయబడినప్పుడు ప్రభుత్వానికి పక్షపాతబుద్ధి ఉన్నదనిరైతులు అనుకోవటం సమంజసమే. ఆవిధమైన పక్షపాతం నిర్మూలింపబడినప్పుడే ఒక సమమైన సాంఘికవ్యవస్థానిర్మాణం సాధ్యమవుతుంది. అలా కావటమే కాంగ్రెస్ లక్ష్యం కూడా. సోషలిస్టు వ్యవస్థా సమాజంలో వ్యవసాయదారుల ఆదాయానికి, వ్యవసాయేతరుల ఆదాయానికి చెప్పదగినంత వ్యత్యాసం ఉండటానికి వీల్లేదు."

అనంతరం శ్రీ కామరాజ్ మాట్లాడుతూ, భూసమస్యపైన తుదినిర్ణయం జరిగేముందు, దానికి సంధించిన ఇతర విషయాలన్నీ సమగ్రంగా పరిశీలింపబడాలన్నారు. భూసంస్కరణల విషయంలో ఆంధ్ర-మద్రాస్ రాష్ట్రాలను ఒకేఒకవిధమైనసమస్య ఎదుర్కొంటున్నదని, దానివిషయంలో జరిగే పరిష్కారం రెండురాష్ట్రాలకూడా వర్తిస్తుందనికూడా ఆయన అన్నారు.

కృతిఇవ్వబడినపుస్తకం, ఇంతకు పూర్వం ఆంధ్రప్రభలో ప్రచురింపబడిన వ్యాసాలసంపుటి. ఆకృతిని స్వీకరిస్తు, ఆ రాజుగారు పక్షపాతం చూపబడుతున్న విషయాన్నియథార్థ దృష్టితో పరిశీలించాలన్నారు. ఆవిధమైనపరిశీలనజరిగితే భూసంస్కరణలన్నవి ఏ ఒక వర్గానికివ్యతిరేకంగా ప్రవేశ పెట్టబడినవి కావని, మొత్తం సంఘాన్ని అభివృద్ధి పరచ

సెంట్రల్ రైల్వే

వేలం అమ్మకపు ప్రకటన

1890 భారత రైల్వేల చట్టం 9 లోని 55,56 సెక్షన్‌లను అనుసరించి, అధికంగా ఉన్న, పుస్తకాలలో ఎక్కించని గాజుసామాన్లు, ఇనుప సామాన్లు, తదితర చిల్లర వస్తువుల వంటి సామగ్రి, పార్శిళ్లు 1958 డిసెంబరు 21వ తేదీ ఆదివారంనాడు ఉదయం 10 గంటలకు సికిందరాబాదులోనిగూడ్స్‌షెడ్‌లో బహిరంగ వేలంలో విక్రయించబడును.

డబ్బును చెల్లించుటకు షరతులు: అక్కడికక్కడే రొక్కం చెల్లించాలి. సరియైన మొత్తాన్నే ఇవ్వాలి. అధిక విలువగల నోట్లు తీసుకొనబడవు.

వేలం వేయవలసిన వస్తువుల సరియైన వర్ణన, పరిమాణం, నాణ్యతలకు సంబంధించి రైల్వేవారు ఎట్టి బాధ్యతను వహించరు. ఇంతేగాక, వేలం వేసే నిమిత్తం ఉంచిన వాటిని వేలం వేయకుండా నిలిపివేసే అధికారం వారికి కలదు.

వేలం వేయబడే వస్తువుల వివరాలను తెలిపే ముద్రితమైన కాగితాలు దిగువచోట్లనుండి తెప్పించుకొనవచ్చును: (1) క్లర్క్-ఇన్-ఛార్జ్, అన్‌క్లెయిమ్‌డ్ గూడ్స్ అండ్ పార్శిల్స్ ఆఫీసు సికింద్రాబాద్. (2) హెడ్ పార్శిల్ క్లర్క్, సికింద్రాబాద్, (3) ది గూడ్స్ ఇన్స్‌పెక్టర్, సికింద్రాబాద్ (4) ది చీఫ్ గూడ్స్ క్లర్క్, హైద్రాబాద్. (5) క్లర్క్-ఇన్-ఛార్జ్, హైద్రాబాద్ సిటీ బుకింగ్ ఆఫీస్, మదీనాబిల్డింగ్స్, హైద్రాబాద్, (6) హైద్రాబాద్, కాచీగూడా, బోలారం స్టేషన్ మాస్టర్లు.

ఈ విషయంలో పూర్తి వివరాలను సికిందరాబాద్ మెట్టుగూడాలోనున్న సెంట్రల్ రైల్వే క్లెయిమ్స్ సూపరింటెండెంట్ వారినుంచి తెలుసుకొనవచ్చును.

వస్తువులను డిసెంబరు 20వ తేదీన ఉదయం 11 గంటలనుంచి సాయంత్రం 5 గంటలవరకు తనిఖీ చేసి చూచుకొనవచ్చును.

సికిందరాబాద్
తేదీ:8.12.1958 ఎస్. మెహిదీఅలి
క్లెయిమ్‌సూపరింటెండెంట్

సుఖాంత చలన చిత్రము

దగ్గు తక్షణం ఆగిపోయింది

నా దగ్గు చాలా ఎక్కువైంది. మరణించేద వనుకొన్నాను. పరియైన పనిచేశాను. గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ పెప్టికోవం నా మందుల వ్యాపారి వద్దకు పోల్గాను. ఈ రుచియైన పెప్స్ బిళ్లలను దప్పరించి చుంటగా, నా దగ్గు మాయమై పోయింది. 24 గంటలలో అందరి శమనకర అవిరుతు క్రిములన్నిటిని ధ్వంసపర్చినవి. ఇప్పుడు నేను గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్‌ను ఎల్లప్పుడూ దగ్గిరుంచుకుంటున్నాను

పెప్స్

గొంతు మరియు గుండె బిళ్లలు దగ్గులు, రొమ్ము పరిశోధనలు, గొంతు నొప్పులు, జలుబులకు. మందుల వ్యాపారులందరి వద్దను దొరకును.

ఎ. జి. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.,

సోల్ ఏజంట్లు: దాదా అండ్ కో, 86, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు-3

ఆంధ్రప్రదేశ్ సంగీత, నృత్య, నాటకోత్సవాలు

ఉత్తమ నాటకాలకు బహుమతుల ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబర్ 4

ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీ, అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన సంఘాల ఆధ్వర్యాన, ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం (థియటర్ సెంటర్) 1959 జనవరి, ఫిబ్రవరి నెలల్లో హైదరాబాదు నగరంలో 'సంగీత, నృత్య' నాటకోత్సవాలు జరుపుతున్నది.

ఈ ఉత్సవ సందర్భంలో ప్రఖ్యాత కళాకారుల సంగీత, నృత్య, నాటక ప్రదర్శనములేగాక, సంగీతం, నృత్యం, నాటక, నాటికలో ఔత్సాహిక కళాకారులకు, సమాజాలకు పోటీలు ఏర్పాటు చేయబడినవి.

ఆంధ్ర నాటక కళా పరిషత్తు మహాసభలు. నాటక, నాటిక పోటీలు కూడా ఫిబ్రవరి మొదటి వారంలో జరుపుటకు నిశ్చయింపబడినది.

ఈ మహోత్సవముల సందర్భంలో, ఈ క్రింద వివరించిన కళారీతులలో ఔత్సాహిక కళాకారులకు, సమాజాలకు పోటీలు జరుపబడును.

సంగీతం—కర్ణాటక సంగీతం (గాత్రం) హిందూస్థానీ సంగీతం (గాత్రం). నృత్యం—కూచిపూడి భరత నాట్యం, కథక్ నృత్యములు. నాటకం—ఆధునిక, చారిత్రక, పౌరాణిక నాటకములు (తెలుగు), ఆధునిక నాటికలు (తెలుగు, హిందూస్థానీ).

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీవారు ఈ దిగువవిధంగా బహుమతులు ఇవ్వటానికి నిర్ణయించారు:

ఉత్తమ ఆధునిక నాటక ప్రదర్శనం—500 రూపాయలు, ఉత్తమ చారిత్రక, పౌరాణిక నాటక ప్రదర్శనం—500 రూపాయలు, ఉత్తమ కూచిపూడి నృత్య ప్రదర్శనం—300 రూపాయలు, ఉత్తమ కర్ణాటక సంగీత (గాత్ర) ప్రదర్శనం—300 రూపాయలు, ఉత్తమ హిందూస్థానీ సంగీత (గాత్ర) ప్రదర్శనం—300 రూపాయలు.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన సంఘంవారుకూడా 1000 రూపాయల బహుమతులుఇవ్వటానికిఅంగీకరించారు. ఆంధ్ర ప్రదేశ్ నాట్య సంఘం ఇవ్వనున్న బహుమతులలో ఈ క్రింద వివరించినవి ముఖ్యమైనవి:

ద్వితీయ ఉత్తమ నాటక ప్రదర్శన 200 రూపాయలు, ఉత్సవ పోటీలలో పాల్గొనే అన్ని నాటక సమాజాలకు సహాయం (ప్రతి సమాజానికి) 100 రూపాయలు, ఉత్తమ నాటం రచనకు 116 రూపాయలు, ఉత్తమ నాటిక ప్రదర్శనం 200 రూపాయలు, ద్వితీయ ఉత్తమ నాటక ప్రదర్శనం 100 రూపాయలు. ఉత్తమ నాటిక రచన 58 రూపాయలు. ఉత్సవ పోటీలలో పాల్గొనే అన్ని నాటకల సమాజాలకు సహాయం (ప్రతి సమాజానికి) 50 రూపాయలు.

పోటీలలోని అన్ని అంశములకు ప్రథమ, ద్వితీయ బహుమతులు, ఉత్తమ నటీ నటులకు ప్రత్యేక బహుమతులు. నాట్య సంఘపు ప్రజ్ఞా పత్రములు ఇవ్వబడును.

అన్ని పోటీలకు దరఖాస్తులు, నాట్య సంఘం, కింగ్‌వే, సికింద్రాబాదు పేజీ 25వ తేదీ డిసెంబరు 1958లోగా అందునట్లు పంపవలెను. తర్వాత చేరే దరఖాస్తులు అంగీకరింపబడవు.

వివరాలు నాట్య సంఘ కార్యాలయం, కింగ్‌వే, సికింద్రాబాద్‌కు వ్రాసి తెలుసుకో వచ్చును.

జనగామ హిందీ ప్రేమీమండలి

జనగామ, డిసెంబరు 2

జనగామ హిందీ ప్రేమీమండలి వార్షిక సమావేశం డిసెంబర్ 1న జరిగినది. శ్రీ పెద్ది నారాయణగారు అధ్యక్షత వహించారు. కార్యదర్శి గౌరిపెద్ది రామకృష్ణారావు నివేదిక చదివారు. చర్చ అనంతరం నివేదిక ఆమోదింపబడింది. 58 వ సంవత్సరపు జమాఖర్చులు, ఆడిటర్ రిపోర్టు ఆమోదించబడినవి. 59 వ సంవత్సరపు బడ్జెటు ఆమోదింపబడినది. ఈ క్రింది వారు నూతన కార్య నిర్వాహక వర్గమునకు ఎన్నుకొనబడినారు: అధ్యక్షులు: శ్రీ హర్కారె వెంకట శీనివాసరావు, ఉపాధ్యక్షులు: శ్రీ పెద్ది నారాయణ, శ్రీ రాగి నరసింహులుగారు కోశాధ్యక్షులు: శ్రీ చంపా యాదగిరి కార్యదర్శి, శ్రీ గౌరిపెద్ది రామకృష్ణారావు సంయుక్త కార్యదర్శులు: సయ్యద్ అన్వరిల్లా ఆర్ యాకుబ్ రెడ్డి సభ్యులు: మరిఎనమండుగురు సభ్యులు కలరు.

ఈ క్రిందివారు దక్షిణ భారతహిందీ ప్రచారసభకు ప్రతినిధులుగా ఎన్నికైనారు: కె. వి. సుబ్బారావు, ఇనిసెట్టి వీరయ్య, డి. లక్ష్మీనారాయణరావు, ఆర్. నారాయణరావు, ఆర్. యాకూబ్ రెడ్డి యస్. రంగయ్య, సయ్యద్ అన్వరుల్లా, గౌరిపెద్ది రామకృష్ణారావు, నరసింహులు ఎ. సర్వేశ్వరరావు.

కార్యదర్శి రామకృష్ణారావుగారి కృతజ్ఞతాభి వందనములతో సభ ముగిసినది.

ఇల్లెందుకు రైలు సౌకర్యం

కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి

ఇల్లెందు, డిసెంబరు 2

ఇల్లెందుకు రైలు సౌకర్యమును అందుబాటులో లేనందున ప్రతికోజు పనులు పగలుసారి మాత్రమే రైలు రావటం, తిగ్గి అప్పుడే పోవటం జరుగుతున్నందు వల్ల కలుగు ఇబ్బంది గురించి తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దమ్మిశెట్టి, కార్యదర్శి శ్రీ డాక్టర్ టి.జి. ప్రసాదురావు గార్లు రెండుసార్లయినా రైలు నడుపవాలని రైల్వే జనరల్ మేనేజర్‌గారి దృష్టికి తెస్తూ ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు. తాలూకా కేంద్రమైన ఇల్లెందులో తహసీల్ కార్యాలయం, కోర్టు, ఫారెస్టు కార్యాలయాలు ఉన్నవి. బొగ్గుగనులు కూడా నడుపబడుచున్నవి. కనుక తప్పనిసరిగా రోజు రెండు రైళ్ళు నడుపాలని వారు కోరారు.

జనరల్ మేనేజర్ రెండురైళ్లు నడుపుటలో తగిన కృషి జరుగుననీ పై వారాలకు వాగ్దానం చేసినారు.

నకరెకల్లులో గ్రామసహాయక శిక్షణ శిబిరం

నల్లగొండజిల్లాలోని నకరెకల్లుప్రదమ స్థాయి బ్లాకులోని ఇందూరు గ్రామంలో ఇటీవల 3 రోజులపాటు 6 వ గ్రామ సహాయక శిక్షణ శిబిరం నిర్వహించబడింది. ఇది వ్యవసాయ నిపుణుల శిక్షణ శిబిరం. చుట్టుప్రక్కల 5 గ్రామాలనుండి వివిధ ప్రజా సంస్థలకు చెందిన 50 మంది సహాయకులు పాల్గొన్నారు. నవీన వ్యవసాయ విధానాలు, పశుగణాభివృద్ధి మైనర్ ఇరిగేషన్ విషయాలలో వీరికి శిక్షణ ఇవ్వబడింది.

ఈ శిబిరానికి ఒక స్థానిక హరిజన పౌరుడు ప్రారంభోత్సవం చేసి జాతీయ జెండా ఎగుర వేయటం ఒక విశేషం మొదటి రోజున పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. బ్లాకు డెవలప్ మెంట్ ఆఫీసర్ శ్రీ మమ్మడ కిషన్ ప్రసంగిస్తూ శిబిర నిర్వహణ ప్రధానోద్దేశాలను వివరించారు. తమ తమ గ్రామ ప్రణాళికలను తయారు చేసుకోవలసిందని, స్థానిక వసతుల దృష్ట్యా వాటిని అభివృద్ధి అధికార్ల సహాయంతో విజయవంతంగా నడుపుకో వలసిందనీ ఆయన విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖ విస్తరణాధికారి ప్రసంగంలో మేలు రకం విత్తనాలు, రసాయనిక ఎరువులు, జపాను సాగు, వగైరా విధానాల ప్రయోజనాలను వివరించి, నవీన పద్ధతులను అనుసరించ వలసిందనీ, రాబి ఉత్పత్తి ఉద్యమంలో పప్పు ఎరువులను వాడి ఉత్పత్తి వృద్ధి చేయ వలసిందనీ విజ్ఞప్తి చేశారు. శిబిరం జరుగుతున్న రోజుల్లో, జిల్లా వైద్య శాఖాధికారి డిప్యూటీ కలెక్టర్, సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు, మొదలగువారు గ్రామాలను సందర్శించారు. వారు తమ తమ విషయాలను గురించి, ప్రసంగాలు చేశారు. శ్రమదానంతో నిర్మించిన ఇందూరు- మామిడాల రోడ్డును సందర్శించారు. తాలీ తరుణం మూగాలు ప్రాంతమునా జపాను పరిసాగు పద్ధతి ప్రవేశ పెట్టాలని గ్రామస్తులు నిశ్చయించుకున్నారు. ఒక గ్రామీణ ప్రసంగం ఏర్పాటు చేయబడింది. పంచరోజు ఉ. 6 నుండి 9 గం, వరకు రాత్రి 8 నుండి తెల్లవారు ఝామున 2 గంటల వరకు శ్రమదానం జరిగింది.

పేట బషీరాబాదులో గ్రంథాలయ స్థాపన

పేటబాషీరాబాదు, డిసెంబరు 3

మెదక్ తాలూకా పేటబాషీరాబాద్‌లో ఉత్సాహవంతులైన యువకులుగ్రామాభివృద్ధికఒక గ్రంథాలయము రిక్రియేషన్ క్లబ్బు ఉండడం అవసరమని తలచి, వాటికి ఒక నియమావళి తయారు చేయడానికి ఉపసమితి యేర్పాటు చేశారు. ఈ కమిటీ తయారుచేసిన నియమావళి నవంబరు 29 వ తేదీన జరిగిన సభలోఆమోదించబడింది. తదుపరి ఎన్నికలు జరిగాయి. ఈ క్రింది కార్యకర్తలు ఎన్నికైనారు: అధ్యక్షులు శ్రీ ఉద్దేమర్రి రామనాథం. ఉపాధ్యక్షులు శ్రీ వంగా సీతారామరెడ్డి, గౌరవ కార్యదర్శి, కోశాధిపతి శ్రీ ఆర్. వి. దీక్షిత్‌గారు, క్రీడల కార్యదర్శి శ్రీ ఎమ్. ఎస్. శంకర్ నలుగురు సభ్యులతో కూడిన కార్యవర్గం గూడా ఎన్నికైనది.

సికింద్రాబాదు కు 6 మైళ్ళదూరంలో ఉన్న ఈ చిన్న అభ్యుదయ గ్రామం జన సంఖ్య 200, ఇదివరకే యిక్కడ ప్రసూతి కేంద్రమూ, అంబర్ చరఖా శిక్షణాలయము, పాఠశాల ఉన్నవి. సహకార సంఘాన్ని గూడా స్థాపించడానికి గ్రామస్థులు కృషి చేస్తున్నారు.

బొంబాయి, డిసెంబరు 3

బొంబాయి, మైసూర్ సరిహద్దు వివాదం శాంతియుతంగా పరిష్కరింపబడగలదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎస్. ఢేబర్ నేడు ఆశాభావాన్ని ప్రకటించారు.

సంక్షిప్త వార్తలు

ఎర్నాకులం, డిసెంబరు 3

హైకోర్టులో కేసు విచారణ జరుగుచుండగా వరందర పల్లిలో ఐదుగురు మరణానికి వారి తీసిన కొట్లాటపై వ్యాఖ్యానాలు చేసినందుకు "నవజీవన్" పత్రిక సంపాదకుడు, ప్రచురణ కర్తపైన పెట్టబడిన కోర్టు ధిక్కార నేరం కేసు ఆయన నిర్నిబంధ క్షమాపణలు చెప్పుకున్న విషయం దృష్ట్యా రద్దు చేయబడినది.

* * *

న్యూఢిల్లీ, డిసెంబర్ 3

కైరోలో డిసెంబరు 8వ తేదీనుంచి జరగనున్న ఆసియాఫ్రికా ఆర్థిక సమావేశానికి వెడుతున్న పంచసభ్య భారత ప్రతినిధి వర్గానికి వాణిజ్య పరిశ్రమల మండలుల భారతీయ సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ ఎమ్. ఆర్. రుయా నాయకత్వం వహిస్తారు.

* * *

పేగ్, డిసెంబరు 3

అమెరికన్ విమాన మొకటి జెకోస్లావేకియా భూభాగం పైకి అక్రమంగా ప్రవేశించి నందుకు జెకోస్లావేకియా ఈ రోజున అమెరికాకు ఆక్షేపణ తెలిపినది.

* * *

బొంబాయి, డిసెంబర్ 3

శాంతిప్రయోజనాలకు అణుశక్తి వినియోగంపై జెనీవాలో జరిగిన రెండవ అంతర్జాతీయ సమావేశంలో పాల్గొని భారత అణుశక్తి సంస్థ అధ్యక్షులు డాక్టర్ జె. హెచ్. భాభా నేడు ఇక్కడికి చేరుకున్నారు.

* * *

న్యాయమూర్తిడాక్టర్ బి.ఎస్.నియోగి అధ్యక్షతలో ఒక కమిటీ నియమించబడింది.

మహబూబ్‌నగర్ జిల్లా టోర్నమెంటులు

మహబూబ్‌నగర్, డిసెంబర్ 3

మహబూబ్‌నగర్ జిల్లా టోర్నమెంటులు డిసెంబర్ 19 వ తేదీ నుంచి నాగర్ కర్నూలులో జరపటానికి నిర్ణయించబడినది. ఈ టోర్నమెంటును నిర్వహించటానికి ఈ క్రింది కార్యవర్గం ఎన్నుకోబడినది:

శ్రీ డబ్ల్యు. సోమసుందరం (మహబూబ్ నగరం జిల్లా విద్యాశాఖాధికారి) అధ్యక్షులు, ఓల్డు మిడిల్ స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ ఖాజి గులాం హుస్సేన్ ప్రధాన కార్యదర్శి, శ్రీ అబ్దుల్ ఖయ్యూం కోశాధిపతి. నాగర్ కర్నూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ అబ్దుల్ మజీద్ సిద్దిఖ్ స్థానిక కార్యదర్శి.

ఆంధ్రప్రదేశ్ సైక్లింగు సంఘం

ఆంధ్రప్రదేశ్ సైక్లింగ్ సంఘం స్థాపించబడింది. భారత జాతీయ సైక్లింగ్ సంఘ సూచనను అనుసరించి యిదివరకు విడివిడిగా ఉండిన రెండు సంఘాలను ఏకంచేసి ఈ సంఘాన్ని స్థాపించారు.

ఈ కొత్త సంఘానికి పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్ అధ్యక్షుడుగా ఎన్నికైనారు. పోషకులలో ప్లానింగ్, అభివృద్ధి మంత్రి శ్రీ వి. బి. రాజు గారున్నారు.

ఈ సంఘానికి ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు స్వామి, అహ్మద్ మొయిజుద్దీన్ గారలు,కార్యదర్శిగా శ్రీ కె. రామస్వామి, సంయుక్త కార్యదర్శిగా శ్రీ జీంకార్ ప్రసాద్, కోశాధిపతిగా శ్రీ జయచందర్ గౌడ్ గారలు ఎన్నికైనారు. 9 మందితోకూడిన కార్యవర్గాన్నికూడా ఎన్నుకోడమైనది.

ఖమ్మంలో గోపాష్టమి ఉత్సవాలు

ఖమ్మంమెట్టు, డిసెంబర్ 4

గోపాష్టమి ఉత్సవకమిటీవారి ఆధ్వర్యంలో నవంబర్ 30 నాడు శ్రీ గుంటుమల్లనసత్రంలో రాత్రి ఒక బహిరంగసభ జరిగినది. శ్రీ యట్టం విశ్వనాథంగుప్తగారు అధ్యక్షత వహించారు. శ్రీ అక్కిరాజుల లక్ష్మీనరసింహారావుగారు గోవుయొక్క ధార్మికవ్యవస్థనుగురించిప్రసంగించారు. శ్రీ రేవా కోటేశ్వరరావుగారు భారతదేశములో గోవుయొక్క స్థానం, దాని పవిత్రత, ఉపయోగము అనుగూర్చి, నేటి భారతదేశములోదాని పతనావస్థగూర్చి ప్రసంగించారు. శ్రీ పీతాంబర వెంకటాగ్రములు ఆవు ప్రాముఖ్యతనుగూర్చి ప్రసంగించారు.

శ్రీ విశ్వనాథంగుప్తగారు ఆవునుగూర్చి పద్యములు చదివారు. గోహత్యను సత్వరమే చట్టంద్వారా నిషేధించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ పక్రగీవతీర్మానం చేయబడింది. ఎ. ఎల్. నరసింహారావుగారి వందనసమర్పణతో సభముగిసెను.

ఆంధ్రాభ్యుదయోత్సవాలు

డిసెంబర్ 18, 19, 20, 21 తేదీలలో జరగనున్న నవను ఆంధ్రాభ్యుదయోత్సవాలు ప్రకటిస్తున్నారు.

ఆకాశవాణి

ఆదివారం, డిసెంబర్ 7, 1958

హైదరాబాద్

ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 హైదరాబాదు బి వలె 7-15 జి. ఎమ్. ఖాన్॥ సారంగి 7-45 సంగీత శిక్షణ 8-00 హైదరాబాదు బి వలె 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాదు బి వలె 8-45 పిల్లలకు కొత్త పాటలు (హిందీ) 9-00 పిల్లల కార్యక్రమము (హిందీ) 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 హైదరాబాదు బి వలె 2-00 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాదు బి వలె 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హైదరాబాదు బి వలె 6-15 నగరవాణి 7-00 హైదరాబాదు బి వలె 7-15 కన్నడమున కార్యక్రమము 7-30 హైదరాబాదు బి వలె 8-30 పంచవర్ష ప్రణాళిక అభివృద్ధి 8-50 ప్రసంగము (ఉర్దూ) 9-00 హైదరాబాదు బి వలె 9-15 ఉర్దూలో వార్తలు 9-30 హైదరాబాదు బి డలె 9-45 సుగమ్ సంగీత్ 10-00 జి. ఎమ్. ఖాన్: సారంగి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

బి

42.02 మీ. (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎవలె 7-00 తెలుగునవార్తలు 7-15 హైదరాబాద్ ఎవలె 8-00 ఆంగ్లమునవార్తలు 8-15 హైదరాబాద్ ఎవలె 8-30అమరవాణి సంస్కృత కార్యక్రమము 8-45 ప్రసారసమాప్తి. 9-00 కె. ఆర్. మాధవి 9-30 ప్రసారసమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎవలె 1-00 ఆకాశవాణి వాద్యగోష్ఠి 1-30సుగమ్‌సంగీత్ 1-50తెలుగునవార్తలు2-00 బాలవినోదం, ఇదొక పిచ్చి: నాటిక 3-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ. (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎవలె 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామీణ, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగునవార్తలు 7-15 గ్రామసీమ, కృషీవలునిలేఖలు 7-3 చిత్రసీమ 8-00 కె. ఆర్. మాధవి 8-30 హైదరాబాద్ ఎవలె 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 లలిత్‌సంగీత్ 9-30 రసమయి, తెలంగాణములోని సంస్థానములు కవి, పండితపోషణ, ప్రసంగము శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి 9-45 జయదేవ (కథాకాలక్షేపం) 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

57.1 మీటర్లు (5250 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-3 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని త్యాగరాజ సంకీర్తనలు 7-00 తెలుగువార్తలు 7-15 మారెళ్ళ కేశవరావు: వయొలిన్ 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 అమరవాణి: సంస్కృత కార్యక్రమము 8-45 ప్రసారసమాప్తి.

మ॥ 1-00 ఆకాశవాణి వాద్యగోష్ఠి -30 హీరాబాయ్ బరోడేకర్ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 బాలవినోదం పిల్లల కార్యక్రమము 3-00 కోకా సత్యవతి 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము, కృషీవలుని లేఖలు 7-30 వార్తా చిత్రాల సమీక్ష: ఐ. ఆర్. కె. శాస్త్రి 7-40లలిత సంగీతం: టి. రామకృష్ణశాస్త్రి 8-00 సుగంధా రామన్, శకుంతలా రామన్ 8-30 పంచవర్ష ప్రణాళిక: అభివృద్ధి 8-45 గాత్ర సంగీతము 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 లలిత సంగీతం; ఖాదర్ బాషా 9-30 రసమయి 9-45 జయదేవ (కథాకాలక్షేపం) ప్రయాగ నరసింహశాస్త్రి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కుష్ఠువ్యాధి చికిత్సా కేంద్రం

లోగడ కుమ్మరగూడ వైద్యశాలలో కలకుష్ఠు వ్యాధి చికిత్సా కేంద్రం 1-11-58 నుండి సికింద్రాబాదులోని అంటువ్యాధుల ఆస్పత్రిలోనికి మార్చబడింది.

వాలలో ప్రదర్శించు నాటికల సెలక్షన్‌కు కుమారి సుధామోహన్, మరియు బి. గోవర్ధనరెడ్డి గారలు సంచాలకులు వివిధ కళాశాలలకు పంపబడిన సర్క్యులర్‌లలో బి. గోవర్ధన్ రెడ్డి గారి పేరు పొరపాటున ఉదహరించ జరనందుకు ప్రచారక కార్యదర్శి విచారాన్ని ప్రకటిస్తున్నారు.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

హైదరాబాద్
ఉస్మాన్‌గంజ్, ఫోన్: 4255
శుక్రవారం 5-12-58

సన్న బియ్యం	65-0-0	74-0-0
దొడ్డు బియ్యం	53-0-0	54-0-0
బియ్యం అక్కుల్లు	52-8-0	54-8-0
19 నెం. బియ్యం	54-12-0	55-0-0
గొట్టెబియ్యం	60-0-0	49-8-0
24నెం.బియ్యం	67-0-0	69-0-0
యస్. కె. కె.	66-0-0	67-0-0
కుసుమబియ్యం	64-0-0	—
ఢిల్లీ భోగాలు	65-0-0	65-8-0
కె. 12 బియ్యం	65-0-0	—
తెల్ల జొన్నలు	43-0-0	46-10-0
దట్టి ,,	42-0-0	---
పచ్చ	37-0-0	38-0-0
పసుపు	56-0-0	61-0-0
పెసలు	58-0-0	70-0-0
మినుములు	49-12-0	52-9-0
శనగలు	58-0-0	60-0-0
ఉలవలు తెల్లని	45-0-0	—
తెల్లము	38-0-0	45-4-0
మిర్చి	90-0-0	220-0-0
చింతపండు	65-0-0	80-0-0
ఉల్లిగడ్డ	10-0-0	23-8-0
గోధుమలు	75-0-0	82-0-0
కుసుమలు	48-0-0	51-0-0
నువ్వులు	85-0-0	105-0-0
ఇలాతిపలుకు చి॥	54-0-0	57-0-0
ఇలాతిపలుకు పె॥	70-0-0	71-0-0
ఆముదాలు	60-0-0	61-0-0
పత్తి గింజలు	41-4-0	—
నూనె 12 సే॥	15-12-0	—
కందిపప్పు పె॥	88-0-0	92-0-0
కందిపప్పు చి॥	80-0-0	88-0-0
మినపపప్పు	67-0-0	72-0-0
పెసరపప్పు	80-0-0	90-0-0
శనగపప్పు	72-0-0	74-0-0
సిరశనగపప్పు	77-0-0	84-0-0
లంకపప్పు	70-0-0	—
ధనియాలు	56-4-0	63-12-0
యిలాతికాయ	56-14-0	58-4-0
యెల్లిగడ్డ	12-0-0	13-0-0
యర్ర అన్నులు	60-0-0	—
సజ్జలు	36-8-0	45-0-0

To Night
AT
PLAZA
Secunderabad
Phone No: 6555
నేడు, రేపు, మాత్రమే!

A MIGHTY COLOR SPECTACLE!
RODAN!
CAST OF THOUSANDS!
print by TECHNICOLOR
released by EKO RADIO PICTURES
THEATRE

"రోడాన్"
ప్లాజా
సికిందరాబాద్
(Cima)

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
టెండర్ నోటీసు
గడువు పొడిగింపు

1. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో గ్రంథాలయ భవనమును — బేస్‌మెంట్ ప్లోర్ మాత్రమే — నిర్మించుటకు "రిజిస్టర్డ్ పి.డబ్ల్యు.డి. కంట్రాక్టర్ల వద్ద నుండి సీలువేసిన టెండర్లు స్వీకరించుటకు గడువు ప్రకటించబడిన 8-12-58 తేదీ నుండి 15-12-58 వ తేదీ సాయంత్రం 3-30 గంటల వరకు పొడిగింపబడింది.
2. టెండర్లు దిగువ సంతకం చేసిన అధికారిచే 15-12-58 వ తేదీ సాయంత్రం 4 గంటలకు తెరువబడును.
3. రేట్లు షెడ్యూలు, స్పెసిఫికేషన్లు వగైరాలతో సహా టెండరు పత్రములు 4-12-58 నుండి 11-12-58వరకు-ఈ రెండు రోజులు కూడా ఆఫీసు పనిచేయు రోజులలో, పనిచేయు వేళలలో విక్రయించబడును.
4. ఇతర వివరాలు లోగడ ప్రకటించినట్టివే.

సం॥ కె. రామస్వామి,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.
హెడ్‌క్వార్టర్స్ సర్కిల్, రెడ్‌హిల్స్, హైదరాబాద్

14 వ దిగ్విజయ సంయుక్త వారం!

జంట నగరాలలోని శ్రీవాళ్లకు, శ్రీమతులకు, వారి పిల్లలకు అనువైన చిత్రం.....

అనుపమ చిత్ర వారి
తలాఖ్
ప్యాలెస్
హైదరాబాద్
అజంతా
సికిందరాబాద్
ఆటల సమయాలు:
3-30, 6-30, 9-30
—ప్రకాష్ పిక్చర్స్ రిలీజ్—
(Trupix)

4వ దిగ్విజయ సంయుక్త వారం!

జంట నగరాలలో ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్న సాంఘిక చిత్రం
దుర్గా ఫిలిమ్స్ వారి
పతిభక్తి



సావిత్రి, శివాజీ గణేశన్, జెమినీ గణేశన్, చంద్రబాబు; నాగయ్య

దీపక్ మహల్
హైదరాబాద్
ఆటలసమయాలు: 2-00, 5-45, 9-30

రాజేశ్వర్
సికిందరాబాద్
ఆటలసమయాలు: 2-30, 6-15, 9-30

రాజరాజేశ్వరి — వరంగల్
రమేష్ — నిజామాబాద్
ప్రభాత్ — ఖమ్మం
రాధాకృష్ణ — మహబూబ్‌నగర్

(Trupix) — నవయుగ రిలీజ్—

జయప్రదమైన 8వ సంయుక్త వారం!

బాసు చిత్రమందిర్ వారి

చుట్టం చెరిలోని నాలుగ గిడ్డంగులు

యజమానులకు, కార్మికులకు మధ్య ఒడంబడిక కుదిరినట్టు కార్మిక మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 5

చుట్టం చెరిలోని నాలుగ గిడ్డంగుల యజమానులకు, కార్మికులకు మధ్య ఒడంబడిక కుదిరినట్టు, పనిచేసే సోమవారం నుంచి గిడ్డంగులు తెరువబడటం, పని ప్రారంభం కావటం జరుగవచ్చునని కార్మికమంత్రి శ్రీ టి.వి. థామస్ నేడు శాసనసభలో వెల్లడించారు.

నిన్నటి రోజున జరిగిన చర్చల ఫలితంగా గిడ్డంగుల యజమానులకు, కార్మికులకు మధ్య జరిగిన ఒడంబడిక మీద రేపటి రోజున ఏర్పాటులంలో సంతకాలు జరుగవచ్చునట్టు కూడా శ్రీ థామస్ తెలియ పరిచారు.

గిడ్డంగులలోని దైనందిన కార్యకలాపాలలో కమ్యూనిస్టు యూనియన్‌లు అక్రమంగా జోక్యం కలిగించు కోవటం వల్ల పై గిడ్డంగులు డిసెంబరు 1వ తేదీన మూసివేయ బడినాయి.

గౌలిపూరాలో ఛత్రీనాకా, లాల్ దర్వాజావద్దనున్న 18-3-4, 5, 6 నెంబరు గల్లి, రెండు పాపులతో నున్న ఒక పెద్ద రెండంతస్తుల రాతి బంగళా 7.12-5కిన పగలు 10 గంటలకు పబ్లిక్‌వేలంతో సవో ఆఖరుసారి వేలం వేయబడును.

కమ్రుద్ అండ్ కో
ఆక్షనర్స్, శంకర్ బాగ్
(B.N.P.)

నేడు మీ మిత్రులతో వచ్చి ప్రత్యేకమైన వేడి వేడి వెజిటేరియన్ పులావ్‌ను ఆరగించి ఆనందించండి

మీరా రెస్టారెంట్ (వెజిటేరియన్)

ముసాఫిర్‌ఖానా ప్రక్కన, నాంపల్లి, హైదరాబాద్
రాత్రి 11 గంటల వరకు తెరిచిఉంటుంది.

(Jamsheed)

విజయవంతమైన 10వ సంయుక్తవారం!

చంద్ర ఫిల్మ్స్ వారి

సోల్వా సాల్

దేవ్ ఆనంద్, వహీదా రెహమాన్

అశోక్ హైదరాబాద్ మనోహర్ సికిందరాబాద్

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

(Trupix) —హేమలీలా పిక్చర్స్ రిలీజ్—

నేడే చూడండి! నేడే చూడండి!!

అనుపమ వారి

అత్తా ఒకింటి కోడలే

నటీనటులు: జగ్గయ్య, రమణమూర్తి, రమణారెడ్డి, పెరుమాళ్లు, చదలవాడ, సూర్యకాంతం, గిరిజ, ప్రమీల.

రాహత్ మహల్ ముషీరాబాద్

ఆటల సమయాలు: 2-15, 6-00, 9-30

(Cima) — పూర్ణా రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!

విజయ ప్రొడక్షన్స్ వారి ఉత్తమ పౌరాణిక చిత్రం

మాయాబజార్

(పూర్తి రంగుల తెలుగు చిత్రం)

సావిత్రి, ఎస్. టి. రామారావు, నాగేశ్వరరావు, గుమ్మడి, ఎస్. వి. రంగారావు, రేలంగి, సంధ్య, సూర్యకాంతం, రమణారెడ్డి, ఆర్. నాగేశ్వరరావు

సాగర్ టాకీసు హైదరాబాద్

ఆటల సమయాలు:- 2-30, 6-15, 9-30

—విజయరిలీజ్—

(TRUPIX)

అతి త్వరలోనే వస్తూంది!

అతులాంగా డబ్బును వెచ్చించి నిర్మించిన బ్రహ్మాండమైన చిత్రం...

సెసిల్-డి-మిల్లి సమర్పించు

"THE TEN COMMANDMENTS"

ది టెన్ కమాండ్‌మెంట్స్

(టెక్నికలర్) (విస్టావిజన్)

PLAZA—Secunderabad.

ప్లాజా-సికిందరాబాద్

(Cima)

బెర్లిన్ సమస్యపై రష్యాతో పశ్చిమ రాజ్యాల చర్చలు

వెంటనే జరగాలని కామన్సు సభలో రక్షణ మంత్రి ప్రకటన

లండన్, డిసెంబర్ 4

బెర్లిన్ సమస్యపై రష్యాతో పశ్చిమ దేశాలు సంప్రదింపులు జరపాలని బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తున్నట్టు రక్షణ మంత్రి డంకన్ సాండీ నేడు కామన్సు సభలో వెల్లడి చేశాడు.

రష్యాతో చర్చలు జరపటానికి బ్రిటిష్ ప్రభుత్వం ఆతృతపడుతున్నదని, రష్యా, సంకుచితమైన తన ప్రతిపాదనలనే పట్టుకుని కూర్చోదని కూడా బ్రిటన్ భావిస్తున్నదని శ్రీ డంకన్ సాండీ అన్నాడు.

జర్మనీని గురించి, ఐరోపా భద్రతను గురించి రష్యాతో సమగ్రంగా చర్చించవలసిన సమయం వచ్చిందని అంతకు పూర్వం విదేశాంగ శాఖ కార్యదర్శి సెల్విన్ లాయిడ్ సభికులకు తెలియజేశాడు.

పశ్చిమ బెర్లిన్ నుంచి సైన్యాలన్నింటినీ తొలగించి దాన్ని స్వేచ్ఛా నగరంగా ప్రకటించాలన్న రష్యన్ ప్రతిపాదనను ప్రభుత్వ పక్షాన సాండీ, లాయిడ్‌లు, ప్రతిపక్షం తరఫున అనూరిన్ బెవిన్‌లు నిరాకరించారు.

ఆహార ధాన్యాల లైసెన్సింగ్ ఉత్తరువులు

1958 సంవత్సరపు ఆంధ్ర ప్రదేశ్ ఆహార ధాన్యాల వర్తకుల లైసెన్సింగ్ ఉత్తరువు డిసెంబర్ 5వ తేదీ నుండి అమల్లోకి వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.

తూర్పు గోదావరి జిల్లా జన సంఘ మహాసభలు

రాజమండ్రి, డిసెంబరు 4

రాజమండ్రి పట్టణ జన సంఘ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ జన సంఘాధ్యక్షులవారి అధ్యక్షతన తూర్పు గోదావరి జిల్లా జనసంఘ సర్వసభ్య సమావేశం నవంబర్ 30 నాడు జరిగినది. రాజమండ్రి, పిఠాపురం, అమలాపురం, ముమండ, అనపర్తి, పెద్దాపురం, కాకినాడ, తుని మొదలగు వివిధ మండల సమితుల నుంచి పెక్కుమంది ప్రతినిధులు వచ్చారు. డిసెంబర్ ఆఖరు వారంలో బెంగుళూరు అఖిల భారత జన సంఘ సప్తమ వార్షిక మహాసభలకు జిల్లా అంతటినుండి అన్యధిక సంఖ్యలో ప్రతినిధులు తీసుకు వెళ్ళడానికి కృషి చేయాలని తీర్మానించబడింది.

నూతన కార్యవర్గంగా ఈక్రిందివారు తిరిగి యెన్నుకోబడ్డారు:

అధ్యక్షులు శ్రీ అవసరాల రామారావు (అడ్వకేటు రాజమండ్రి) ఉపాధ్యక్షులు: శ్రీ ఈదర కొండలరావు (మురమండ) కార్యదర్శి: శ్రీ వేలూరి వెంకట్రామయ్య (రాజమండ్రి) సంయుక్త కార్యదర్శి: శ్రీ భమిడిపాటి వెంకటరత్నం (అడ్వకేటు, అమలాపురం) ప్రచార కార్యదర్శి: శ్రీ కొమ్ముల రెడ్డి సత్యనారాయణమూర్తి (కాకినాడ.)

వచ్చే సంవత్సరం జరుపబడవలసిన జనసంఘ కార్యాభివృద్ధినిగూర్చి నూతన అధ్యక్ష, కార్యదర్శులు, శ్రీ జూపూడి యజ్ఞ నారాయణ సంగ్రహంగా ఉపన్యసించారు.

సాయంత్రం శ్రద్ధానంద ఘాట్‌లో శ్రీ అవసరాల రామారావుగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది. సభలో రాజమండ్రి నగర జనసంఘం అధ్యక్షులు శ్రీ వేత్సా నాగరాజు, శ్రీ కొల్లి మల్ల వేంకటేశ్వర్లు జనసంఘ ఆశయాదర్శాలను వివరించారు. శ్రీ వెంకటేశ్వర్లుగారు కాంగ్రెసు ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని విమర్శిస్తూ, ఆ విధానంవల్ల మనదేశ ప్రజలు ఇక్కట్లు కులోనుగావలసి వచ్చినదని, భారతప్రతిష్ఠ అవమానింపబడు చున్నదని అన్నారు. దీనికి కారణము అగ్రనాయకులులో ప్రభుత్వ చేతలులోనూ జాతీయ దృక్పథము లోపించడమేనని అన్నారు. భారతీయ జనసంఘ ప్రతి కార్యక్రమానికి భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రాతిపదికగా గ్రహించినదని అన్నారు.

శ్రీ జూపూడియజ్ఞ నారాయణగారు ప్రత్యేకముగా జనసంఘ ఆర్థిక విధానాన్ని గురించి దీర్ఘమైన ఉపన్యాసాన్ని యిచ్చారు.

శ్రీ వేత్సా నాగరాజుగారి వందన సమర్పణతో సభ ముగిసినది.

అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు

(1 వ పేజీ తరువాయి)

ఈ ఋణాలు మంజూరు చేయరాదని ఆదేశిస్తూ సహకారసంస్థల రిజిస్ట్రార్, జిల్లా రిజిస్ట్రార్‌లకు సర్క్యులర్ పంపిన మాట వాస్తవమేనని శ్రీ బి. శ్రీరామమూర్తిప్రశ్నకు సహకారమంత్రి శ్రీ మెహదీ నవాజ్‌జంగ్ సమాధానమిచ్చారు.

ఇప్పటికి జారీ చేసిన రుణాలే బడ్జెటులో కేటాయించిన మొత్తానికి రెండంతలకు మించిపోవటమే ఇందుకు కారణమని ఆయన అన్నారు.

గిరిజనులకు హాస్టళ్ళు

విద్యా, సాంఘిక సేవా మంత్రి తరఫున ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి శ్రీ నరసింగరావుగారు గత రెండేళ్లలో ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన విద్యార్థులకు ఆరు ప్రత్యేక హాస్టళ్లు ప్రారంభింప బడినవని అన్నారు. ఇందులో నుంచి నాల్గు ఆంధ్ర ప్రాంతంలోను, తక్కిన నాల్గు తెలంగాణా ప్రాంతంలోను ఉన్నాయని ఆయన చెప్పారు.

ఇవికాక ఆంధ్ర ప్రాంతంలో మరో ఐదు హాస్టళ్ళకు ప్రభుత్వం ధనసహాయమిస్తున్నదని ఆయన అన్నారు.

లాలాగూడాలో దొంగసారా ఉత్పత్తి, సట్టావ్యాపారం

శ్రీ కె. రాజమల్లు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ హోంమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి ఉత్తర లాలాగూడాలో దొంగసారా ఉత్పత్తి, సట్టావ్యాపారం, జూదం విరివిగా సాగుతున్నట్టు ముఖ్యమంత్రికి ఆ వాడ కట్టు ప్రజలు విజ్ఞాపన పంపారని అన్నారు.

ఒకసారి హఠాత్తుగా దాడి జరపగా దొంగసారాతోపాటు నేరస్తులు కూడా పట్టుపడినారని ఆయన అన్నారు. కాని కోర్టువారు సుదీర్ఘ విచారణ అనంతరం వారిని విడుదల చేశారనితెలిపారు. జూదాన్ని, దొంగసారావ్యాపారాన్ని అరికట్టటానికి చర్యలు గైకొనబడుతున్నాయని ఆ వివరాలు చెప్పటం ప్రజాక్షేమం దృష్ట్యా మంచిది కాదని మంత్రి అన్నారు.

Printed and Published by Srimati Sita Yudhvir at Vir Milap Pres, Mukarramjahi Road, Hyderabad.
Editor: K S. Subrahmanyam

లఘు పరిశ్రమలు ప్రారంభించండి

విద్యాధికులైన యువకులకు రెవెన్యూ మంత్రి ఉద్బోధ

హైదరాబాద్, డిసెంబర్ 5

విద్యాధికులైన యువకులు లఘు పరిశ్రమలను ప్రారంభించాలని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు నేడు రాష్ట్రంలోని యువకులకు ఉద్బోధించారు.

ఈ రోజున లఘు పరిశ్రమల మంత్రి శ్రీ భగవంతరావుగారి అధ్యక్షతన జరిగిన లఘు పరిశ్రమల సలహా సంఘ ప్రథమ సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ వెంకటరావుగారు ఇలా అన్నారు:

"మన రాష్ట్రంలో వివిధ లఘు పరిశ్రమలకు పనికి వచ్చే ముడి పదార్థాలు అనేకం ఉన్నాయి. అభివృద్ధికరమైన వ్యవసాయ పరికరాలు, తోలు పరిశ్రమ అన్నవి రెండూ తీసుకున్నా కొన్నివేల మంది విద్యాధికులైన యువకులకు పని దొరుకుతుంది. పరిశ్రమల అవసరం కూడా దేశంలోను, విదేశాలలోను ఎంతైనా ఉన్నది.

మనస్ఫూర్తిగా పనిచేసే వారికి లఘు పరిశ్రమలు మంచి భవిష్యత్తును కల్పిస్తాయి. దురదృష్టవశాత్తు లఘు పరిశ్రమల విషయంలో ఆంధ్రప్రదేశ్ ఎంతో వెనుకబడి ఉన్నది."

అనంతరం శ్రీ భగవంతరావుగారు మాట్లాడుతూ, లఘు పరిశ్రమల అభివృద్ధికి ఒక ప్రత్యేక శాఖ ఉండవలసిన అవసరాన్ని గురించి నొక్కివక్కాణించారు. లఘు పరిశ్రమల అభివృద్ధికి గాను కేంద్రం ఆంధ్ర ప్రదేశ్‌కు 14 లక్షల రూపాయల గ్రాంటును ఇచ్చినదని, రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి పథకాల దృష్ట్యా అది చాలా స్వల్ప మొత్తమని ఆయన అన్నారు. అంట నగరాలలోఉన్న లఘు పరిశ్రమల యజమానులు ఒక సంఘంగా ఏర్పడి వారి పరిశ్రమల అభివృద్ధికి కావలసిన ధనాన్ని సేకరించుకోవాలని సూచించారు.

అమ్మకం పన్ను సవరణబిల్లు

(1వ పేజీ తరువాయి)

నందరెడ్డిగారు వివరించారు.

ఇదే సందర్భంగా మరొక సవరణ కూడా ప్రతిపాదించ బడినది. ఇతర రాష్ట్రాలకు ఎగుమతి జరిగే ధాన్యంపైనా, బిల్లుపైనా, రాష్ట్ర ప్రభుత్వం అమ్మకం పన్ను రాబట్టటానికిగాను ఈ బిల్లు రూపొందించ బడినది ధాన్యంపైనా, బియ్యంపైనా, మొదటిసారిగా అమ్మకం జరిగినప్పుడు మాత్రమే రూపాయికి మూడు నయాపైసల వంతున పన్ను విధించటానికి ప్రస్తుత చట్టం అధికారమిస్తుంది. 1956 వ కేంద్ర అమ్మకం పన్ను చట్టం క్రింద రాష్ట్రాలమధ్య వాణిజ్యంలో అమ్మబడే పై వస్తువులపై మరొక నయాపైసా పన్నును రాష్ట్ర ప్రభుత్వం విధించవచ్చును. అంటే అన్య రాష్ట్రాలకు ఎగుమతి అయ్యే బియ్యంపైనా, ధాన్యంపైనా మొత్తం రూపాయికి నాలుగు పైసల పన్ను ప్రభుత్వానికి ముట్టాలి అందుకోసం సవరణకు సంబంధించి బిల్లు ప్రతిపాదిస్తున్నామని శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు. హెచ్చు రేటు పన్ను అమలులోకి రావటంతోపాటు రాష్ట్రంలో వినియోగపడే ధాన్యం, బియ్యాలపై పన్నును మూడు పైసలకు తగ్గించటానికి కూడా (తగు ప్రకటన ద్వారా) ప్రభుత్వం సంకల్పించినది. కేంద్ర అమ్మకం పన్ను చట్టం క్రింద, ఇతర రాష్ట్రాలతో వాణిజ్యం సందర్భంగా అదనపు పన్ను లేకుండా నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వం ప్రకటిస్తుంది.

రాష్ట్రాలమధ్య వాణిజ్యంలోబియ్యం ధాన్యంపైనా పన్ను విధించటానికి కొత్త కేంద్ర చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేదనీ, బిల్లుచట్ట విరుద్ధమనీ ప్రతి పక్ష నాయకుడు శ్రీ సుందరయ్యగారు వాదించారు.

ఈ సందర్భంగా ఆర్థికమంత్రికి, ప్రతిపక్ష నాయకుడికి మధ్య కొంత వాగ్వివాదం కూడా జరిగినది.

తర్వాత సవరణలు వీగిపోయినవి. బిల్లు ఆమోదించబడినది.

ఈ బిల్లు ఆమోదించబడిన తర్వాత, గూనికలు, కొలతలకు సంబంధించి గవర్నర్ జారీచేసిన ఆర్డినెన్స్ స్థానంలో ప్రతిపాదించబడిన బిల్లుపై చర్చ నేటి సమావేశంలో పూర్తికాలేదు.

గంటకు 100 మైళ్లు వెళ్లగల ఎలక్ట్రిక్ రైలు బండి

మాస్కో, డిసెంబర్ 4

గంటకు నూరు మైళ్ళ వేగాన వెళ్ళగల ఎలక్ట్రిక్ రైలుబండిని సోవియట్ ఇంజనీర్లు డిజైన్ చేస్తున్నారు.

ఈరైలుబండికి ఎనిమిది బోగీలుంటాయి. వాటికి ప్రత్యేకమైన బ్రేకులు అమర్చ బడతాయి. రీగా కర్మాగారం ఆల్టర్నేట్ కరెంట్ మీద రెండు కొత్త రకాల రైలు బళ్ళనునిర్మిస్తుంది. ఇప్పుడు నిర్మించ బడుతున్న పది బోగీల రైలుబళ్లకన్న అవి చవగ్గా తయారవుతాయి. అవి సౌకర్యంగా వుండి, సమ్మకంగా పని చేస్తాయి.-(టాస్)

గజ్వేల్‌లో శాంతి భద్రతలు

అసెంబ్లీలో విరామతీర్మానం ప్రశ్నోత్తరాలు

హైదరాబాద్, డిసెంబర్ 5

గజ్వేల్‌లో శాంతి భద్రతలను గూర్చి చర్చించాలని నేడు అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ యల్లమందారెడ్డి, శ్రీ నరసయ్య లాన్లు ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ శ్రీ కాళేశ్వరరావుగారు త్రోసి వేశారు.

ఇటీవల గజ్వేల్‌లో జరిగిన సంఘటనలకు సంబంధించి కొందరిపై కోర్టులో ఛార్జిషీట్లు దాఖలు చేయ బడినవనీ, అందువల్ల ఆ విషయాన్ని సభ చర్చించరాదనీ ముఖ్య మంత్రి పదాన మంత్రి శ్రీ సంజీవయ్యగారు వివరించారు.

గజ్వేల్‌లో శాంతిభద్రతలను గూర్చి ముఖ్య మంత్రి ఒక ప్రకటన చేయాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రాజేశ్వరరావుగారు మరో తీర్మానం తెచ్చారు.

ముఖ్యమంత్రిసభలో లేరనీ, అదీగాక కోర్టు విచారణలో ఉన్న అంశాన్ని సభ చర్చించరాదనీ స్పీకరు అన్నారు.

ఐక్యరాజ్యసమితి, న్యూయార్కు, డిసెంబర్ 5

ఐక్యరాజ్య సమితి పౌర సమాచార శాఖలో పాకిస్తాన్ ఉప కార్యదర్శిగా పనిచేస్తున్న ప్రొఫెసర్ అహమ్మద్ బుఖారీ నేటి ఉదయం హృద్రోగం వచ్చి చనిపోయారు.

మొరార్జీ ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

లలో కొంత భాగం మన దేశంలోని పరిశ్రమను విస్తరించటానికి ఉపకరిస్తుంది.

"దిన దినాభివృద్ధి నందుతున్న జనాభాను వాణిజ్య మండల అధ్యక్షుడు అన్నట్టు మనదేశానికి అప్పుగా భావించటానికి వీల్లేదు; అది మన ఆస్థి వారిని తగినట్లుగా ఉపయోగించుకుంటే వారు వినియోగించుకొనే దానికంటె అధికంగానే ఉత్పత్తిచేయగలుగుతారు."

అనంతరం శ్రీ మొరార్జీ దేశాయ్ వ్యాపారస్తుల నుద్దేశించి, మన దేశంలో కోటానుకోట్ల ప్రజలు అతిదీనావస్థలో జీవితాన్ని గడుపుతున్నారన్న విషయం మరచి పోరాదని, వారి పరిస్థితిని బాగుచేయటం అవసరమని గ్రహించాలని అన్నారు. అందుకోసమే భారత దేశానికి పెద్ద పెద్ద పథకాలు అవసరమని కూడా తెలియపరిచారు.

మనకు ఊరికే సహాయం చేసి మన నుంచి ఏ విధమైన ప్రతిఫలాన్ని ఆపేక్షించని వారు మనకు స్నేహితులనీ, అటువంటి వారి స్నేహమే భారతదేశానికి ప్రస్తుతం చాలా అవసరమనీ శ్రీ దేశాయ్ అన్నారు.

వ్యాపారస్తులు వ్యాపార సరళిలో మాట్లాడటం జరిగితే మాట్లాడవచ్చునని, కాకపోతే మనం అక్రమ వ్యాపారస్తులపలే ప్రవర్తించలేమని కూడా శ్రీ దేశాయ్ అన్నారు.

భాషా మైనారిటీ వర్గాల కమిషనర్ తొలి నివేదిక

ఈ నెలలో ప్రభుత్వానికి సమర్పణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 5

మైనారిటీ భాషావర్గాల కమిషనర్ తొలి నివేదిక భారత ప్రభుత్వానికి ఈ నెలలో అందగలదని లోక్‌సభలో దేశ వ్యవహారాల మంత్రి శ్రీ గోవింద వల్లభ్‌పంత్ నేడు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

ఉరుదూ మాట్లాడే వారితో సహా అన్ని భాషా మైనారిటీ వర్గాలకు సంబంధించిన సమస్యలను కమిషనర్ పరిశీలిస్తారని ఆయన అన్నారు.

శ్రీ కె. ఆచారి: అత్యవసరంగా భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడటంవంటి ఫిర్యాదులేమైనా వచ్చాయా?

శ్రీ పంత్:-కొన్ని రాష్ట్రాలమధ్య గొడవలున్నాయి. సరిహద్దు సమస్యలున్నాయి, ఇతర విషయాలు ఉన్నాయి. వీటిగురించి నాకు ఫిర్యాదులు వచ్చాయి. నాకు చాలా ఆందోళన కూడా కల్గుతున్నది అని కూడా ఆయన అన్నారు.

నూతన ఇంజనీరింగ్ కళాశాలల స్థాపన

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 5

కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంక్రింద దేశంలో 8 ఇంజనీరింగ్ కళాశాలలు స్థాపించాలన్న ప్రతిపాదన ఇంకా పరిశీలనలో ఉన్నదని వైజ్ఞానిక పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల ఉప మంత్రి శ్రీ మన్ మోహన్ దాస్ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఈ కళాశాలలు దుర్గాపూర్, జెమ్‌షెడ్‌పూర్, నాగ్‌పూర్, భోపాల్, వరంగల్, బెంగుళూర్, అలహాబాద్, బిజనౌరులో స్థాపించ బడతాయి.

ఈ ప్రణాళికాంతం నాటికి ఇంజనీరింగ్ డిగ్రీ కోర్సులో 10 వేల మందికి, డిప్లొమా కోర్సులో 20 వేల మందికి ప్రవేశం కల్పించాలన్న లక్ష్యం సాధించబడిందని ఆయన అన్నారు.

ఈ ఎనిమిది కళాశాలలు కూడా ప్రారంభమైతే ఇంజనీరింగ్ డిగ్రీ కోర్సులో 18వేల మందికి, డిప్లొమాకోర్సులో 25 మందికి ప్రవేశ మివ్వటానికి వీలు ఏర్పడుతుందని ఆయన అన్నారు.

తూర్పు జర్మనీకి కొత్త మంత్రివర్గం

బెర్లిన్, డిసెంబరు 4

హెర్ ఆటోగ్రాట్ వోల్ తూర్పు జర్మని ప్రధానిగా పునర్నియమింప బడటానికి అంగీకరించారు. ఆయన ఇప్పుడు నూతన మంత్రివర్గ నిర్మాణ ప్రయత్నంలో ఉన్నారు.

న్యూయార్కు పత్తి

డిశంబర్ 5, 1958

ప్రారంభం ధర	...	34.99
ముగింపు ధర	...	36.40

శ్రీవత్స వారి
శ్రీకాఫ్
దగ్గు, ఉబ్బసములకు దివ్యౌషధము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్ (ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు-30

ఉషా కుట్టు మెషిన్

పూర్తిగా పైకం చెల్లించిగాని లేక వాయిదాల పద్ధతినిగాని కొనుక్కోవచ్చును.

ఆకర్షణీయమైన, సులభమైన కొత్త వాయిదాపద్ధతి షరతులు ప్రవేశ పెట్టబడినవి

తయారు చేయువారు:

ది జై ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా

డిస్ట్రిబ్యూటర్లు:

నాథూలాల్ జీ

(A.A) గన్‌ఫౌండ్రీ హైదరాబాద్ ఫోన్: 5118 | రాష్ట్రపతిరోడ్ సికిందరాబాద్ (ఫోన్: 6415) | మహాత్మాగాంధీరోడ్ సికిందరాబాద్

భయకంపిత సన్నివేశాలను కలిగిన హాస్యరస ప్రధమైన చిత్రం

అమియా చిత్రవారి

డిటెక్టివ్

తారాగణం: మాలాసిన్హా, ప్రదీప్‌కుమార్, కె.ఎన్. సింగ్, కృష్ణకాంత్, ధూమల్, డెయిసీ ఇరానీ, జానీవాకర్

దర్శకత్వం: శక్తిసామంత్ సంగీతం: ముకుల్ రాయ్

— : తర్వాత చిత్రం : —

రాయల్ హైదరాబాద్ | లిబర్టీ హైదరాబాద్ | మనోహర్ సికిందరాబాద్

-- శ్రీరామ్ పిక్చర్స్ రిలీజ్--

Trupix)

అశేష ప్రజాదరణ పొందుచున్న గేవాకలర్ చిత్రం

హోమీవాడియా సమర్పించు

జింబో (హిందీ)

చిత్ర, అజాద్ (జింబోగా), కృష్ణకుమారి, అచలసచ్‌దేవ్, బి. ఎమ్. వ్యాస్, పెడ్రో (వానరం)

ప్రభాత్ హైదరాబాద్
నేడు, రేపు 4 ఆటలు: 12-00, 3-15, 6-15, 9-30
సోమవారం నుంచి 3 ఆటలు: 3-15, 6-15, 9-30

అలంకార్ సికిందరాబాద్
నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30
ఆదివారంనాడు 4 ఆటలు: 12-00, 3-15, 6-15, 9-30

అడ్వాన్సు బుకింగ్ రెండు థియేటర్లలో ప్రతిరోజు పగలు 10 గంటలనుంచి 1-00గంటవరకుగలదు -- ఫ్రీ పాసులు ఎంతమాత్రం చెల్లనేరవు — మొదటి రెండు వారాలు స్త్రీలకు ప్రత్యేక స్థలంలేదు

ఇంకా: బెంగుళూరు సిటీ-మెజిస్టిక్, బెంగుళూరు కంటోన్మెంట్-సూఫ్‌మహల్, మైసూరు-ప్రభాత్ దావంగిరి-అశోక, షిమోగా-శ్రీకృష్ణ

హైదరాబాద్ రాష్ట్రానికి హిందీ, తెలుగు వెర్షన్లకు హక్కుదార్లు: చిత్ర డిస్ట్రిబ్యూటర్స్, సికిందరాబాద్, విజయవాడ.

విజయవంతమైన 10వ సంయుక్త వారం!

ప్రతి కుటుంబానికి ఒక చక్కని సందేశాన్నందించే

విషాదాత్మక సాంఘిక చిత్రం

సంగీతా ప్రొడక్షన్స్ వారి

ఇంటిగుట్టు

నటీనటులు: సావిత్రి, ఎన్. టి. రామారావు, రేలంగి, రాజసులోచన, పద్మవల్లి, ఆర్. నాగేశ్వరరావు, గుమ్మడి, సూర్యకాంతం, మహాలక్ష్మి మొదలయ్యు

దర్శకత్వం: వేదాంతం సంగీతం ఎమ్. ఎస్. ప్రకాష్

ఆటల సమయాలు: 2-15, 6-00, 9-30

దిల్‌షాద్ హైదరాబాద్ | ప్యారడైజ్ సికిందరాబాద్ | మార్కండేయ వరంగల్

(TRUPIX) — చమియా రిలీజ్ —